# శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 25, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 14 - ఏప్రిల్ - 2025


## ఐఏఎస్ ల బదిలీలు, సిసోడియా పై వేటు- ముత్యాల రాజుకు చోటు..!!



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పాలనా - రాజకీయంగా వరుస నిర్ణయాలకు ఆమోదం తెలుపుతోంది. పొలిటికల్ గవర్నెన్స్ ఉంటుందని ఇప్పటికే అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ప్రతీ మూడు నెలలకు మిగతా..2లో

## వక్ఫ్ ముసుగులో హింస.. సొంత ప్రాంతం నుంచి హిందువులు పారిపోతున్నారు..



న్యూఢిల్లీ : వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా బెంగాల్‌లో హింసాత్మక సంఘటనలు జరుగుతున్నాయి. నిరసనల పేరుతో హిందువుల ఇళ్లను, ఆస్తుల్ని టార్గెట్ చేస్తున్నారు. సీఎం మమతా బెనర్జీ శాంతి యుతంగా ఉండా లని ఆందోళన కారుల్ని కోరినప్పటికీ సమస్య సదుమణగడం లేదు.

# రేవంత్ లాంటి మోసగాడిని నమ్మినందుకు తెలంగాణ ఆగమైంది : కేటీఆర్

### భరోసా నలుగురికీ కలిగించగల పార్టీ ఒక్కటే ఉంది - అది బీఆర్ఎస్

- ఈసారి ఎలాంటి ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను తిప్పికొట్టాలి" అని ప్రజలను హెచ్చరించారు
- రాష్ట్రానికి చివరికి చేతిలో మిగిలింది చిప్పే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పండి
- ఈ నెల 27న పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం



హైదరాబాద్ : తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి లాంటి మోసపూరిత నేతను నమ్మిన ఫలితంగా తీవ్రంగా మోసపోయారని, రాష్ట్రానికి చివరికి చేతిలో మిగిలింది చిప్పే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరిలో మిగతా..2లో

## నాకు మంత్రి పదవి పక్కా... కానీ కొందరు...! : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



- త్వరలో తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పదవి గ్యారంటీ అంటూ ప్రచారం
- జానారెడ్డి వంటి సీనియర్లు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్ : తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం తెలిపినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మిగతా..2లో

## కష్టకాలంలో సహకరించిన ప్రధాని మోదీకి, పీఎంవోకు కృతజ్ఞతలు: పవన్ కల్యాణ్



- ఇటీవల పవన్ తనయుడికి సింగపూర్ లో ప్రమాదం
- స్కూల్ తరపున సమ్మర్ క్యాంపుకు వెళ్లగా అగ్నిప్రమాదంలో గాయాలు
- చొరవ తీసుకుని పరిస్థితిని సమీక్షించిన కేంద్ర ప్రభుత్వం
- తాజాగా సోషల్ మీడియా ద్వారా స్పందించిన పవన్ కల్యాణ్

## వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.. డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన



హైదరాబాద్ : : కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల నిబద్ధత ఉన్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సన్న బియ్యం ఇస్తాం అంటూ కాలయాపన చేసింది కానీ.. ఏనాడూ ముందడుగు వేయలేదని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే అమలు చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తాము ఎట్టి పరిస్థితుల్లో మిగతా..2లో

# మంగళగిరిలో చరిత్రలో నిలిచిపోయే శంకుస్థాపన చేసిన లోకేష్..!

### 365 రోజుల్లో వందపడకల ఆసుపత్రి ప్రజలకు అంకితం చేస్తా: నారా లోకేశ

- చినకాకాని వద్ద 100 పడకల ఆసుపత్రి
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారా లోకేశ్
- భూమి పూజ అనంతరం శిలాఫలకం ఆవిష్కరణ



అమరావతి : మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల.. ఆ కలను నెరవేర్చే అవకాశం తనకు దక్కిందని.. మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. భారతదేశానికే ఆదర్శంగా మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చి దిద్దుతామని స్పష్టం చేశారు. వంద పడకల ఆసుపత్రిని ఏడాదిలోగా పూర్తిచేస్తామని చెప్పారు. భారతదేశానికే ఆదర్శంగా మంగళగిరి వంద పడకల మిగతా..2లో

## అమెరికా కొత్త నిబంధన... లేకపోతే దేశం విడిచి వెళ్లిపోవాల్సిందే!




- 30 రోజులకు మించి అమెరికాలో ఉండేవారు రిజిస్టర్ చేసుకోవాలన్న హోంశాఖ
- లేకపోతే తిప్పి పంపిస్తామని వెల్లడి
- వెళ్లకపోతే జైలు శిక్ష తప్పదని హెచ్చరిక
- ఛార్జీలకు డబ్బు లేకపోతే రాయితీ కూడా ఇస్తామని ప్రకటన

## అనకాపల్లి జిల్లాలో బాణసంచా కర్మాగారంలో పేలుడు... ఆరుగురి మృతి



- కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా కర్మాగారంలో పేలుడు
- గాయపడిన వారిని నర్సీపట్నం ఆసుపత్రికి తరలింపు
- ఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు, అధికారులు

## ఉక్రెయిన్ లోని భారత ఫార్మా గిడ్డంగిపై రష్యా క్షిపణి దాడి!..



- టార్గెట్ చేసి మరీ దాడి చేసిందని ఢిల్లీలోని ఉక్రెయిన్ రాయబారి ఆరోపణ
- భారత్ తో స్నేహం నటిస్తూ భారత వ్యాపార సంస్థలపై బాంబులు వేసిందని ఫైర్
- కీలకమైన మందులు నిల్వ చేసిన గోడౌన్ ను నాశనం చేసిందని ఆవేదన

## జలియన్ వాలాబాగ్ అమరవీరులకు ప్రధాని మోదీ నివాళి




న్యూఢిల్లీ : 1919లో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక మలుపు తిరిగిన ఘట్టం. ప్రతి ఏప్రిల్ 13న దేశం మొత్తం ఈ అమాయక ప్రజల త్యాగాలను గుర్తుచేసుకుంటూ నివాళు లర్పిస్తుంది. ఈ ఏడాది కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా వారి త్యాగానికి గౌరవ నివాళులు అర్పించారు. ప్రధాని మోదీ తన పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు- జలియన్ వాలాబాగ్‌ఊచకోత అమరవీరులకు నా గుండెతట్టిన నివాళి. వారి త్యాగం భారత స్వాతంత్ర్య మిగతా..2లో

# భూసమస్యలను త్వరతగతిన పరిష్కరించేలా భూభారతి,పోర్టల్ ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

### 100 ఏళ్లపాటు నడిచే భూ భారతి వెబ్‌సైట్‌ను రూపొందించాలి

- భూ భారతి పోర్టల్‌ను ఏప్రిల్ 14(సోమవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు
- భూ భారతి పోర్టల్ గురించి రైతులు, ప్రజలకు సమగ్రంగా వివరించి, వారి సందేహాలను నివృత్తి చేయాలి
- ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనల ఆధారంగా దానిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి"
- "సాంకేతికంగా బలమైన వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లతో భూ భారతి పోర్టల్‌ను నిర్వహించాలి

హైదరాబాద్ : : సామాన్య రైతులకు కూడా సులభంగా అర్థమయ్యేలా, అత్యాధునికంగా, 100 ఏళ్లపాటు నడిచే భూ భారతి వెబ్‌సైట్‌ను రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భద్రత కోసం ఫైర్‌వాల్స్ ఏర్పాటు చేసి, నిర్వహణను విశ్వసనీయ సంస్థకు అప్పగించాలని అధికారులకు సూచించారు. జూబ్లీ హిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి భూ భారతి పథకంపై ఆదివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భూ భారతి వెబ్‌సైట్ సరళంగా, మిగతా..2లో





## బాణసంచా పేలి ఆరుగురి మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



- అనకాపల్లి జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- ఆరుగురి దుర్మరణం
- వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో ఫోన్ లో మాట్లాడిన చంద్రబాబు
- ఎప్పటికప్పుడు తనకు నివేదిస్తుండాలని ఆదేశాలు

## వరంగల్ భద్రకాళి ఆలయానికి మహార్దశ.. సీఎం రేవంత్ సంచలన నిర్ణయం



హైదరాబాద్ : తెలంగాణలోని అతిపురాతన ఆలయాలలో వరంగల్ భద్రకాళీ ఆలయం ఒకటి. తెలంగాణను పరిపాలించిన కాకతీయులు ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆనాటి నుంచి ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. అయితే ఈ ఆలయానికి ఇప్పుడు మహార్దశ పట్టింది. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఈ ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. తమిళనాడు మధురైలోని మీనాక్షి అమ్మవారి దేవాలయం నమూనాలో అభివృద్ధి చేసేలా రూ.54 కోట్లతో ఇటీవల పనులను చేపట్టారు అధికారులు.

ఆలయం నలువైపులా గోపురాలు..

భద్రకాళీ ఆలయం చుట్టూ మాడవీధుల అభివృద్ధికి రూ.30 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

## అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇళ్లు కేటాయించాలి.. : సీఎం రేవంత్ రెడ్డి




అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని.. అర్హులనే ఎంపిక చేయాలని సీఎం అన్నారు.

# ఉక్రెయిన్ లోని భారత ఫార్మా గిడ్డంగిపై రష్యా క్షిపణి దాడి!..

న్యూఢిల్లీ : భారత్ తో ప్రత్యేకమైన స్నేహబంధం ఉండటంతోనే ఉక్రెయిన్ లోని భారత ఫార్మా గిడ్డంగిపై రష్యా దాడి చేసిందని ఆ దేశ రాయబారి ఆరోపించారు. శనివారం ఉదయం కీవ్ నగరంలోని ప్రముఖ ఫార్మా సంస్థ 'కుసుమ్' గోడౌన్ ను టార్గెట్ చేసి మరీ క్షిపణి దాడి చేసిందన్నారు. ఈ దాడిలో గోడౌన్ మొత్తం నాశనమైందని ఆయన వివరించారు. చిన్న పిల్లలు, వృద్ధులకు అవసరమైన మందులు నిల్వ చేసిన గిడ్డంగి పూర్తిగా ధ్వంసమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదొక్కటే కాదు.. ఉక్రెయిన్ లోని భారత వ్యాపార సంస్థలను టార్గెట్ చేసి రష్యా దాడులు చేస్తోందని ఆరోపించారు. ఈ దాడికి సంబంధించి ఉక్రెయిన్ లోని బ్రిటన్ రాయబార కార్యాలయం కూడా ఓ ట్వీట్ చేసింది. కీవ్ నగరంలోని ఓ ప్రముఖ ఫార్మా గిడ్డంగిపై రష్యా దాడి చేసిందని, అతి ఆధునిక క్షిపణి దాడి మాత్రం కాదని వివరించింది. రష్యా డ్రోన్లు ఫార్మా గోడౌన్ పై దాడి చేశాయని పేర్కొంది. గోడౌన్ లో చిన్నారులకు, వృద్ధులకు అత్యవసరమైన మందులు నిల్వ చేసినట్లు తెలిపింది. కాగా, ఉక్రెయిన్ లోని ప్రముఖ ఫార్మా కంపెనీలలో ఒకటైన కుసుమ్ ఫార్మా యజమాని భారత్ కు చెందిన రాజీవ్ గుప్తా అని అధికార వర్గాల సమాచారం. గోడౌన్ పై దాడికి సంబంధించి రాజీవ్ గుప్తా నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.

# అమెరికా కొత్త నిబంధన... లేకపోతే దేశం విడిచి వెళ్లిపోవాల్సిందే!

న్యూఢిల్లీ : డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరో బాంబు పేల్చింది. అమెరికాలో ఎక్కువ కాలం పాటు ఉంటున్న విదేశీయులు తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని హోం శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. 30 రోజులకు మించి అమెరికాలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ ఫెడరల్ గవర్నమెంట్ వద్ద తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నేరారోపణలు మోపి, జరిమానా విధించడంతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని అమెరికా హోం శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఎటువంటి సమస్యలు లేకుండా ఉండాలంటే, వెంటనే అమెరికాను విడిచి వెళ్ళడమే ఉత్తమ మార్గమని సూచించింది. అమెరికాను వీడటానికి ఇదే సరైన సమయమని, సామాను సర్దుకుని స్వదేశానికి విమానం ఎక్కాలని హోం శాఖ సూచించింది. ఎటువంటి నేర చరిత్ర లేనివారు, ఇక్కడ సంపాదించుకున్న డబ్బుతో నిశ్చింతగా వెళ్లిపోవచ్చని తెలిపింది. ఒకవేళ ఎవరికైనా విమాన టికెట్ కొనుగోలు చేసే స్థోమత లేకపోతే, అమెరికా ప్రభుత్వం రాయితీ కూడా ఇస్తుందని పేర్కొంది. నిబంధనలు పాటించని వారిని వెంటనే దేశం నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించింది. అంతేకాకుండా, బహిష్కరణ ఆదేశాలు అందుకున్న వారు ఒక్క రోజు ఎక్కువ సమయం ఉన్నా రోజుకు 998 డాలర్లు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, సొంతంగా వెళ్ళిపోకపోతే 1,000 నుండి 5,000 డాలర్ల వరకు జరిమానా విధిస్తామని తెలిపింది. భవిష్యత్తులో వారు చట్టపరమైన మార్గాల ద్వారా కూడా అమెరికాలో మళ్లీ ప్రవేశించే అవకాశం కోల్పోతారని హెచ్చరించింది. ఈ నిబంధనలు ప్రధానంగా హెచ్1బీ మరియు విద్యార్థి వీసాలపై ఉండేవారికి వర్తించనప్పటికీ, సరైన అనుమతులు లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారిపై మాత్రం కచ్చితంగా ప్రభావం చూపుతాయని తెలుస్తోంది. ఒకవేళ హెచ్1బీ వీసాపై వచ్చి ఉద్యోగం కోల్పోయిన వారు నిర్ణీత గడువు దాటి ఇక్కడ ఉంటే వారిపై చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు మరియు హెచ్1బీ వీసాదారులు అమెరికా చట్టాలు సూచించిన అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

# అనకాపల్లి జిల్లాలో బాణసంచా కర్మాగారంలో పేలుడు... ఆరుగురి మృతి

అనకాపల్లి: అనకాపల్లి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం సంభవించడంతో ఎనిమిది మంది మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో ఎక్కువమంది తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటకు చెందినవారు ఎక్కువమంది ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. %మృతుల వివరాలు ఇవీ.. కైలాసపట్నం గ్రామానికి చెందిన ఎ. తాతబాబు(45), యాది గోవింద్(45), రాజపేటకు చెందిన దాడి రామలక్ష్మి(38), సామర్లకోటకు చెందిన నిర్మల (36), పురం పాప(40), వేణుబాబు (40), చౌదువాడకు చెందిన సేనాపతి బాబురావు(56), విశాఖకు చెందిన మనోహర్(30) ఉన్నారు. వీరంతా బాణాసంచా తయారీ కేంద్రంలో కూలి పనికి వచ్చినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలిని అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్ పరిశీలించారు. క్షతగాత్రుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయన.. క్షతగాత్రులను మెరుగైన చికిత్సకోసం కేజీహెచ్‌కు తరలించాలని ఆదేశించారు. కోటవురట్ల మండల కేంద్రానికి మూడు కి.మీల దూరంలో ఈ విషాదం చోటుచేసుకుంది. తారాజువ్వల తయారీకి పేరొందిన ఈ కర్మాగారంలో బాణసంచా తయారు చేస్తున్న సమయంలో భారీ పేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడు ధాటికి నిర్మాణం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. క్షతగాత్రుల్లో ఒకరిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనా స్థలం వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పేలుడు సమయంలో పరిశ్రమలో 15మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది, ఈ ఘటనపై కలెక్టర్ విజయకృష్ణన్ విచారణకు ఆదేశించారు.

# బాణసంచా పేలి ఆరుగురి మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి : అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో సీఎం ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అగ్నిప్రమాద సమయంలో కర్మాగారంలో ఎంతమంది కార్మికులు ఉన్నారు, వారి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని సీఎం ఆరా తీశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని అన్నారు. ఘటనపై విచారణ చేసి తనకు నివేదించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు సీఎంకు వివరించారు. అత్యవసరమైన అన్ని రకాల వైద్య సేవలు బాధితులకు అందేలా చూడాలని, బాధితుల ఆరోగ్య పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# వరంగల్ భద్రకాళి ఆలయానికి మహర్దశ.. సీఎం రేవంత్ సంచలన నిర్ణయం

మొదటి పేజి తరువాయి

ప్రత్యేక రోజుల్లో అమ్మవారి ఊరేగింపు కోసం 30 అడుగుల వెడల్పుతో మాడవీధులు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఖాళీ స్థలాలను చదును చేస్తున్నారు. ఆలయం నాలుగువైపులా రాజగోపురాలు నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు రూ.24 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. మదురై, తంజావూరుకు చెందిన నిపుణులతో దేవాదాయ శాఖ ఇంజినీర్లు త్వరలో సమావేశమై చర్చించనున్నారు. ఇక ప్రస్తుతం ఆలయ అభివృద్ధి పనులను జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పర్యవేక్షిస్తున్నారు.అమ్మవారి విగ్రహం 9 అడుగుల పొడవు, 9 అడుగుల వెడల్పు ఉంటుంది. అమ్మవారు పశ్చిమాభిముఖంగా ఉంటుంది. సాధారణ రోజుల్లో 5 వేల మంది భక్తులు దర్శించుకోడానికి వస్తుండగా, ఏడాదికి నాలుగుసార్లు జరిగే ఉత్సవాలు, ప్రత్యేక రోజుల్లో 15 వేల మంది వరకు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ క్రమంలో ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బీఎస్ గణేశ్‌శాస్త్రీ దాతల సహకారంతో 1948లో ఆలయాన్ని పునరుద్ధరించారు.

ఆలయం చరిత్ర తెలిసేలా..

క్రీస్తు శకం 1323లో కాకతీయ సామ్రాజ్యం పతనానంతరం 625 ఏళ్లు ప్రాభవం కోల్పోయిన ఆలయానికి పునర్వైభవం కల్పించేలా 1948లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బీఎస్ గణేశ్‌శాస్త్రీ దాతల సహకారంతో పునరుద్ధరణ చేశారు. 1986లో దక్షిణ భారత ఆలయాల సంప్రదాయాలకు అనుగుణంగా ఆలయ శిఖరం, మహామండపం, సాలహారాలను నిర్మించారు. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత భద్రకాళి ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ద

## జలియన్ వాలాబాగ్ అమరవీరులకు ప్రధాని మోదీ నివాళి

మొదటి పేజి తరువాయి

పోరాటాన్ని ఊహించలేని దిశగా మలుపు తిప్పింది. భవిష్యత్ తరాలు వారి ధైర్యాన్ని ఎప్పటికీ మరిచిపోవు. ఈ దృశ్యాన్ని ఆయన భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా అభివర్ణించారు. జలియన్ వాలాబాగ్ ఊచకోత అమరవీరులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. భవిష్యత్ తరాలు అజేయ ధైర్యాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాయని ఆయన అన్నారు. ఈ ఘటన తర్వాత దేశవ్యాప్తంగా బ్రిటిష్ పాలనపై వ్యతిరేకత పెరిగింది. మహాత్మా గాంధీ నేతృత్వంలో నాన్ కోఆపరేషన్ మువ్‌మెంట్ ఊపందుకుంది. అనేకమంది యువకులు విప్లవ మార్గాన్ని ఎంచుకున్నారు. ఇది స్వాతంత్ర్య పోరాటాన్ని ఉద్ధరించిన కీలక ఘట్టంగా నిలిచింది. వారి త్యాగం మనందరికీ స్ఫూర్తి. అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించడంలో మరింత కృషి చేద్దాం. న్యాయం, స్వాతంత్ర్యం, సమానత్వం అనే మూల్యాలను గౌరవించాలి. ప్రస్తుతం జలియన్ వాలాబాగ్ ప్రాంతాన్ని స్మారక స్థలంగా అభివృద్ధి చేశారు. అక్కడి బుల్లెట్ గాయాలు గల గోడ, శిలా స్థంభాలు, అంతిమ కోణంలో వేసిన అమర వీరుల జాబితా చరిత్రను నెమ్మదిగా చెబుతూనే ఉంటాయి. ఇది భారతదేశ చరిత్రలో అత్యంత చీకటి రోజుగా పరిగణిస్తారు.ప్రధానమంత్రి మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో పోస్ట్ చేసి, జలియన్ వాలాబాగ్ అమరవీరులకు నివాళులర్పిస్తున్నామని రాశారు.

# భూసమస్యలను త్వరతగతిన పరిష్కరించేలా భూభారతి,పోర్టల్ ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

పారదర్శకంగా ఉండాలని, భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరిం చడంతో పాటు, లావాదేవీల సమాచారాన్ని రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందించేందుకు రూ పొందిన భూ భారతి పోర్టల్‌ను ఏప్రిల్ 14(సోమవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, పారదర్శకతను నిర్ధారించే లక్ష్యంతో రూపొందించిన భూభారతి పోర్టల్ పై మంత్రి పొంగులేటితో శనివారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.

మూడు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్



“భూ భారతి పైలట్ ప్రాజెక్ట్‌గా తెలంగాణలో మూడు మండలాలను ఎంపిక చేసి, వాటిలో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించాలి. ఈ సదస్సుల ద్వారా భూ భారతి పోర్టల్ గురించి రైతులు, ప్రజలకు సమగ్రంగా వివరించి, వారి సందేహాలను నివృత్తి చేయాలి. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం తర్వాత, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించాలి. భూ భారతి పోర్టల్ సరళమైన, సులభంగా అర్థమయ్యే భాషలోనే ఉండాలి. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనల ఆధారంగా దానిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి”- సీఎం రేవంత్ రెడ్డి “సాంకేతికంగా బలమైన వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లతో భూ భారతి పోర్టల్‌ను నిర్వహించాలి. భూ భారతి పోర్టల్ ప్రజలకు సేవలను సులభతరం చేయడంతో పాటు, వారి భూసంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో రూపొందింది కాబట్టి ప్రజల అవసరాలకు అనుగుణంగా నిరంతరం మెరుగుపరచాలి” అని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

# మంగళగిరిలో చరిత్రలో నిలిచిపోయే శంకుస్థాపన చేసిన లోకేష్..!

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతామని.. మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భవన నమూనా చిత్రాలను పరిశీలించి నేతలకు వివరించారు. కూటమి నేతలతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 1984లో నందమూరి తారకరామారావు వైవీసీ (యార్లగడ్డ వెంకన్న చౌదరి) క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద.. లోకేష్ సెల్ఫీ దిగారు.

మూడు దశాబ్దాల కల..

'మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల. ఆ కలను నెరవేర్చే అవకాశం మనకు వచ్చింది. అందరి సహకారంతో నిర్మిస్తాం. 1984లో మంగళగిరి పట్టణంలో 30 పడకల ఆసుపత్రి, ఈ ప్రాంగణంలో క్యాన్సర్ చికిత్స కోసం ఆనాడు నందమూరి తారక రామారావు శంకుస్థాపన చేశారు. మంగళగిరి ఆసుపత్రిని కూడా నిర్మించారు. లక్షలాది మందికి వైద్యం అందించారు. మంగళగిరి 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలని ఇక్కడి ప్రజలను నన్ను కోరారు. ఆసుపత్రి కోసం పోరాడి సాధించుకున్న కమిటీ సభ్యులు నన్ను కలిశారు. ఇప్పుడున్న స్థలంలో కాకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సువిశాల ప్రాంగణం ఉండాలనే ఆలోచనతో ఈ ప్రాంతాన్ని ఎంపిక చేశాం' అని లోకేష్ వివరించారు.

కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా..

'వంద పడకల ఆసుపత్రి నిర్మాణంపై అనేకసార్లు సమీక్షించి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాతే భవన నమూనాలు ఖరారు చేశాం. ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ఈ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం. జోనింగ్, స్టాఫింగ్, మెరుగైన సౌకర్యాలు అందిస్తాం. అమరావతి పనులు కూడా ప్రారంభం అయ్యాయి. ఈ ఆసుపత్రికి రద్దీ కూడా బాగా ఉంటుంది. ఆర్థో, డయాలసిస్ సెంటర్ వంటి వాటిని అందుబాటులోకి తీసుకువస్తాం. తలసేమియా, డీ అడిక్షన్ సెంటర్‌ను కూడా ఏర్పాటుచేస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నియోజక వర్గంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించాలని నిర్ణ యించారు. అందులో భాగంగా రెండో కేబినెట్ మీటింగ్ లోనే మంగ ళగిరికి వంద పడకల ఆసుపత్రిని కేటాయించాం' అని లోకేష్ వ్యాఖ్యా నించారు.

అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

'ఒక నిర్ణయం జీవితాన్ని మార్చివేస్తుంది. నా జీవితంలో తీసుకున్న నిర్ణయం మంగళగిరిలో పోటీచేయడం. 2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఆ రోజు నుంచి కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. 53వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరాను. మీరు ఎంత మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడు చెప్పాను. ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 91వేల ఓట్ల భారీ మెజార్టీతో నన్ను గెలిపించి శాసనసభకు పంపించారు. కేబినెట్ లో ఎప్పుడు మంగళగిరి ప్రస్తావన వచ్చినా చర్చే ఉండదు. ఏది అడిగినా శాంక్షన్ చేయాలని మంత్రులు నాకు మద్దతుగా నిలుస్తారు. ఇందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. ఎన్నికల ముందు మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీలను పద్ధతి ప్రకారం నెరవేరుస్తున్నాం. మంగళగిరి ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తాం. అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగానే మంగళగిరిని అభివృద్ధి చేస్తాం' అని లోకేష్ స్పష్టం చేశారు.

మంగళగిరికే మొదటి ప్రాధాన్యత..

'ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు కూడా మంగళగిరేనా అని అన్నారు. రాష్ట్రమంతా తిరగాలని అన్నారు. 2019 ఎన్నికల్లో నా పరువు పోయింది, ఓడిపోయాను. చాలా మంది నన్ను ఎగతాళి చేశారు. మిమ్మల్ని కూడా కించపరిచే విధంగా మాట్లాడారు. వారి నుంచి శబ్ధం రాకుండా చేసింది మంగళగిరి ప్రజలని చెప్పాను. అందుకే నాకు ప్రయార్టీ ఉందని చెప్పాను. ప్రజలు నాపై బాధ్యత పెట్టారు. భరోసాతో మీరు ఉన్నారు. రచ్చబండలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం. ఇందులో భాగంగానే ఆసుపత్రి నిర్మాణం, మంగ ళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి. భూగర్భ గ్యాస్, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, పవర్ అందిస్తాం. దశా బ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత పట్టాలు అందిస్తున్నాం. ఇళ్లు లేని వారికి నిర్మించి ఇస్తాం. ఇవన్నీ యుద్ధప్రాతిపదికన చేస్తున్నాం' అని నారా లోకేష్ చెప్పారు.

ఏడాదిలోగా పూర్తిచేస్తాం..

'ఈ రోజు నుంచి వంద పడకల ఆసుపత్రిని ఏడాదిలో పూర్తిచేసే బాధ్యత ఏపీఎం ఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుపైన ఉంది. లేనిపక్షంలో పక్కనే ఉన్న పవనన్నకు ఫిర్యాదుచేస్తా. కమిటీ సభ్యులకు కూడా బాధ్యత ఉంది. పోరాడి తెచ్చుకున్నారు. మీ పర్యవేక్షణలో నిరా ్మణం జరగాలి. నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా నిర్మిస్తాం. భారత దేశానికే ఆదర్శంగా వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం. మంగ ళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల. ఆ కలను నెరవేర్చే అవకాశం మనకు వచ్చింది. అందరి సహకారంతో నిర్మిస్తాం' అని లోకేష్ స్పష్టం చేశారు.

## వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.. డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన

మొదటి పేజి తరువాయి

వెనకడుగు వేయబోమని ప్రకటించారు. ఇతర రాష్ట్రాలు తెలంగాణ సంక్షేమ మోడల్ ను ఆసక్తిగా చూస్తున్నాయని అన్నారు. రైతులకు రూ.2670 కోట్లు వడ్లకు బోనస్‌గా చెల్లించినట్లు తెలిపారు. అన్నదాతలకు రుణమాఫీ, రైతు భరోసా సొమ్ము చెల్లించినట్లు చెప్పారు. ఏడాదిన్నరలోనే యువతకు 50 వేల ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించామని అన్నారు. రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. కేవలం సన్నబియ్యం కోసమే ప్రభుత్వం రూ.13,523 కోట్లు ఖర్చు చేస్తోందని అన్నారు. ప్రజలంతా సన్నబియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కష్టకాలంలో సహకరించిన ప్రధాని మోదీకి, పీఎంవోకు కృతజ్ఞతలు: పవన్ కల్యాణ్

అమరావతి : సింగపూర్‌లో తన కుమారుడు మార్క్ శంకర్ సమ్మర్ క్యాంప్‌లో అగ్ని ప్రమాదం బారినపడగా, తక్షణమే స్పందించి సహాయం అందించారంటూ ప్రధానమంత్రి రేంద్ర మోదీకి, పీఎంవోకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. సింగపూర్ అధికారులు, సింగపూర్ లోని భారత హైకమిషన్ కార్యాలయం సమన్వయంతో అందించిన సహాయం కష్ట సమయంలో ఎంతో భరోసానిచ్చిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతంలో 'అడవి తల్లి బాట' కార్యక్రమంలో పాల్గొని, ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన అభివృద్ధి పథకాలను ప్రారంభిస్తుండగా ఈ బాధాకరమైన వార్త తనకు అందిందని పవన్ కల్యాణ్ తెలిపారు. తన కుమారుడికి, ప్రమాదంలో చిక్కుకున్న ఇతర పిల్లలకు సకాలంలో సహాయం అందించడం ద్వారా తన కుటుంబానికి ఎంతో ధైర్యం, ఉపశమనం లభించిందని అన్నారు. “ప్రత్యేకంగా బలహీన గిరిజన సమూహాల జీవితాలను మెరుగుపరచడానికి మీకున్న దార్శనిక నిబద్ధతకు అడవి తల్లి బాట నిదర్శనం. ఈ వర్గాల అవసరాలను పరిష్కరించడానికి మీరు తీసుకున్న అనేక చర్యలలో ఇది ఒకటి. వారి జీవితాలను మార్చేందుకు మీరు చేస్తున్న విస్తృత ప్రయత్నాలలో ఇది కీలకమైన భాగం. పీఎం జన్ మన్, పీఎం జీఎస్ వై, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ సహాయంతో, ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 1,069 కిలోమీటర్ల మేర రోడ్లను రూ.1,005 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. ఇది 601 బలహీన గిరిజన సమూహాల ఆవాసాల్లో కనెక్టివిటీ సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ ప్రాజెక్ట్ గిరిజన ప్రాంతాల్లో రవాణాను మెరుగుపరుస్తుంది, పర్యాటకానికి మద్దతు ఇస్తుంది, సకాలంలో వైద్య సహాయం అందిస్తుంది, ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు ఎప్పటినుంచో ఎదుర్కొంటున్న 'డోలీ' కష్టాలకు ముగింపు పలుకుతుంది” అని ప్రధాని మోదీని ఉద్దేశించి పవన్ కల్యాణ్ కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో తన కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చినందుకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.


## నాకు మంత్రి పదవి పక్కా... కానీ కొందరు...!: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి దక్కడం పక్కా అని, ఆ మేరకు పార్టీ హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే, కొందరు కావాలనే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ మంత్రి జానారెడ్డి పేరును ప్రస్తావించారు. ధర్మరాజులా వ్యవహరించాల్సిన జానారెడ్డి వంటి సీనియర్ నేతలు ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. జానారెడ్డి 30 ఏళ్లు మంత్రిగా పనిచేశారని... కానీ రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు పదవులు ఇవ్వాలని ఆయనకు ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? అని రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నకు మంత్రి పదవి ఉందని, తమ్ముడికి మంత్రి పదవి ఇవ్వకూడదా? అని ప్రశ్నించారు. తాను పదవుల కోసం ఎవరి వద్ద యాచించనని, మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదని అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

## అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇళ్లు కేటాయించాలి.. : సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం పాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం అన్నారు. లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట లభించేందుకుగానూ సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.ద

## రేవంత్ లాంటి మోసగాడిని నమ్మినందుకు తెలంగాణ ఆగమైంది : కేటీఆర్

మొదటి పేజి తరువాయి

జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి చెప్పిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అసంబద్ధ హామీల వలన ప్రజల జీవితాలు సంక్షోభంలో పడినట్టు పేర్కొన్నారు. “ఒక్కసారి మోసపోతే అది మోసగాడి తప్పు, కానీ పదేపదే మోసపోతే అది మన తప్పవుతుంది. కాబట్టి ఈసారి ఎలాంటి ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను తిప్పికొట్టాలి” అని ప్రజలను హెచ్చరించారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పండి. “ఒకే తప్పును మళ్లీ చేయొద్దు. జీహెచ్‌ఎంసీతో పాటు రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తిరస్కరించండి” అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం దారుణంగా వెనుకబడుతున్నా, ఒక్క రేవంత్ రెడ్డియే ఆనందంగా ఉన్నట్టు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. “రేవంత్ పాలన వలన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలే అసంతృప్తిగా ఉన్నారు. ఇక ప్రజల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఇది వాళ్ల విఫల పాలన ఫలితమే” అని అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య తిరుగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తారని కేటీఆర్ ప్రశంసించారు. “డంపింగ్ యార్డ్ వంటి కీలక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంచి నాయకుడిని గెలిపిస్తే, మంచి మార్పు సాధ్యమవుతుందని ఆయన నిరూపించారన్నారు.కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉంది.. ఎన్నిక ఏదైనా, సందర్భం ఏదైనా - ఈసారి ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఆత్మ, తెలంగాణ స్వభిమానం కాపాడాలంటే, భరోసా నలుగురికీ కలిగించగల పార్టీ ఒక్కటే ఉంది - అది బీఆర్ఎస్ అని కేటీఆర్ పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాల విజయవంతానికి కేటీఆర్ పిలుపునిచ్చారు. “ఈ నెల 27న పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం. ఒక పార్టీగా 25 సంవత్సరాల ప్రయాణం ఎలాంటి మైలురాయో ప్రతి కార్యకర్తకు అర్థమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇది రెండవ ఘనత సాధించిన పార్టీగా మన గర్వం” అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ సభకు ముందు భారీ ర్యాలీ నిర్వహించి కార్యకర్తలు స్వాగతం పలికారు. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నేతలు కేటీఆర్ సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు.

## ఐఏఎస్ ల బదిలీలు, సిసోడియా పై వేటు- ముత్యాల రాజుకు చోటు..!!

మొదటి పేజి తరువాయి

ఒక సారి కలెక్టర్ల సదస్సుల నిర్వహణ ద్వారా తమ ప్రణాళికల పైన దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇక, రాష్ట్రంలో పలు హోదాల్లో పని చేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. అధికారంలోకి వచ్చిన తరువాత పక్కన పెట్టిన అధికారులకు ఇప్పుడు పోస్టింగ్ ఇస్తోంది. ఏపీ ప్రభుత్వం పాలనా పరంగా కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పలు శాఖలకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. పోస్టింగ్స్ కోసం వెయిట్ చేస్తున్న వారికి శాఖలను ఖరారు చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు సమయం నుంచి రెవిన్యూ - రిజిస్ట్రేషన్ శాఖలు కీలకంగా మారాయి. ఈ శాఖలను ఇప్పటి వరకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో పర్యవేక్షించిన సీనియ ర్ ఐఏఎస్ అధికారి సిసోడియాను బదిలీ చేసారు. సిసోడియాకు హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు కేటాయించారు. ఆయన స్థానంలో ప్రస్తుతం %జజూూ% స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్న జయలక్ష్మి రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా అదనపు బాధ్యతల అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

కూటమిని ముంచేస్తుంది 'ఈ నాలుగే' - మారకుంటే, సర్వే నిపుణుడి బిగ్ బాంబ్..!!

ఇక, ప్రస్తుతం ఐటీ కార్యదర్శిగా ఉన్నా కాటమనేని భాస్కర్ కు ఏపీ హెచ్‌ఆర్డీ సంస్థ డైరెక్టర్ గా అదనపు బాధ్యతలు అప్పగించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీఎంఓలో కీలకం గా వ్యవహరించిన ముత్యాల రాజుకు ఇప్పుడు పోస్టింగ్ దక్కింది. ఆయనకు స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పంచాయితీ రాజ్ సెక్రటరీగా నియమించారు. పోస్టింగ్ కోసం వెయిటింగ్ లో ఉన్న మరో అధికారి మాధవీ లతకు రైతు బజార్ల సీఈవోగా నియామకం చేసారు. మరో ఐఏఎస్ గౌతమికి గిరిజన విద్య సంస్థల కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. ఫైబర్ నెట్ లో జీవీ రెడ్డి ఆరోపణలు చేసి.. అక్కడ నుంచి బదిలీ అయిన దినేష్ కుమార్ ను ఆయూష్ డైరెక్టర్ గా నియమించారు. ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఎండీ గా కే నీలకంఠారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## వక్ఫ్ ముసుగులో హింస.. సొంత ప్రాంతం నుంచి హిందువులు పారిపోతున్నారు..

మొదటి పేజి తరువాయి

వక్ఫ్ బిల్లును రాష్ట్రంలో అమలు చేయమని ఆమె ఆందోళనకారులకు చెప్పారు. అయినప్పటికీ, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. “వక్ఫ్ బిల్లును మా పార్టీ వ్యతిరేకించింది. ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. మీరు కావాలంటే కేంద్ర ప్రభుత్వంతో తేల్చుకోండి” అని మమతా బెనర్జీ ఆందోళనకారులకు చెప్పింది. ముఖ్యంగా బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉత్తర బెంగాల్‌లో ఉన్న ముర్షిదాబాద్ వ్యాప్తంగా అల్లర్లు చెలరేగాయి. వక్ఫ్ ఆందోళన పేరుతో కొన్ని ముస్లిం మూకలు వాహనాలను ధ్వంసం చేసి, నిప్పంటించారు. జిల్లాలోని సుతి, ధులియన్, జంగీపూర్ ప్రాంతాల్లో తీవ్ర హింస చెలరేగింది. జిల్లాలోని రైల్వే స్టేషన్‌పై అల్లరిమూకలు దాడులు చేసి, కంట్రోల్ రూంని ధ్వంసం చేశాయి. ఉద్యోగులు వాహనాలను తగులబెట్టారు. ఈ అల్లర్లలో ఇప్పటి వరకు 150 మందిని అరెస్ట్ చేశారు. మరోవైపు, ప్రభుత్వ తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తి చేసింది. పరిస్థితి తీవ్రంగా ఉందని శనివారం కోర్టు పేర్కొంది. కేంద్ర బలగాలను మోహరించాలని ఆదేశాలు జారీ చేసింది.అల్లర్లలో మతోన్మాదులు హిందువులను టార్గెట్ చేస్తున్నారు. వారి వ్యాపారాలు, ఇళ్లను లూఠీ చేస్తున్నారు. ఈ అల్లర్లలో ఇప్పటి వరకు ముగ్గురు చనిపోయారు. తండ్రికొడుకులల్ని అల్లర్లలో పాల్గొన్న వారు నరికి చంపారు. మరోకరు బుల్లెట్ గాయాల వల్ల చనిపోయారు. బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి మాట్లాడుతూ.. 400 మందికి పైగా హిందువులు తమ ఇళ్లను వదిలిపెట్టాల్సి వచ్చిందని అన్నారు. “బెంగాల్‌లో మతపరమైన హింస వాస్తవం. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాల వల్ల తీవ్రవాద శక్తులు బలపడుతున్నాయి. హిందువుల్ని వేటాడుతున్నారు. మన ప్రజలు తమ సొంత భూమిలో ప్రాణాల కోసం పారిపోతున్నారు” అని ఆయన అన్నారు. బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. కలకత్తా హైకోర్టు తీర్పును స్వాగతించారు.ముస్లిం ప్రాబల్యం ఉన్న ముర్షిదాబాద్ జిల్లాలో ఏప్రిల్ 08న హింస ప్రారంభమైంది. పోలీసులపైకి ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. కొన్ని వాహనాలకు నిప్పంటించారు. కోల్‌కతా, మాల్డా, హౌరాలో కూడా హింసాత్మక ఘటనలు జరిగాయి. బెంగాల్ డీజీపీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి గుండాయిజాన్ని సహించదని, ప్రజా ఆస్తులు విధ్వంసమయ్యాయని, ఇది మతపరమైన కోణంలోకి వెళ్లిందని ఆయన అన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ శీనివాసరావు (శుభోదయం న్యూస్): నేటినుండి (14-04-2025 %శీ% 20-04-2025) వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని తెలియచేసుకుంటూ, నేడు నేషనల్ ఫైర్ సర్వీస్ డే సందర్భంగా పిడుగురాళ్ల అగ్నిమాపక కేంద్రములో విధి నిర్వహణలో అమరులైన అగ్నిమాపక అమర వీరులకు నివాళులు అర్పించి, కరపత్రాల ఆవిష్కరణ ఉదయం 10 గంటలకు పట్టణ ప్రముకుల చేత జరుగుతుందని తెలియ చేసుకుంటూ, ప్రతీ ఒక్కరికి ఆత్మీయ ఆహ్వానం అని తెలియ చేసుకుంటున్నాను.కే. శ్రీనివాసరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, పిడుగురాళ్ల.

# భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ప్రతి ఒక్కరూ ప్రేమ, ఆప్యాయతలతో జీవించాలని స్థానిక లూథరన్ చర్చి పాస్టర్ దేగల దేవానంద్ ఉపదేశించారు.మండల కేంద్రంలోని కానుకమాత దేవాలయం, లూథరన్ చర్చిలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీస్తు మందిరాల్లో ఆదివారం మట్టల ఆదివారం పండుగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి క్రైస్తవ మందిరాల్లో సామూహిక ప్రార్ధనలు చేశారు. ప్రత్యేక ఆరాధనల్లో పలువురు వాక్యోపదేశకులు ఏసుక్రీస్తు పునరుత్థానం గురించి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసి దైవ సందేశాలు అందజేశారు. ఏసుక్రీస్తు జీవించిన కాలంలో ఆయన భూమిపై గడిపిన చివరి వారంలో యెరూషలేం ప్రయాణాన్ని మట్టల ఆదివారంగా అభివర్ణిస్తారని స్థానిక లూథరన్ చర్చి పాస్టర్ దేగల దేవానందం పేర్కొన్నారు. స్థానిక చర్చి ఆవరణ నుంచి ఆదివారం పిల్లలు, పెద్దలు, వృద్ధులు ఏసు శిలువతో పాటు ఈత మట్టలు చేతబట్టి స్తుతి గీతాలాపన చేస్తూ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలు పాల్గొన్నారు. ఏసుప్రభువు జెరూసలేం పట్టణంలో ప్రప్రథమంగా ప్రవేశించినప్పుడు అక్కడి ప్రజలు ఆయనను గాడిదపై ఊరేగింపుగా తీసుకువస్తూ పెద్ద ఎత్తున వివిధ రకాల చెట్ల మట్టలతో ఘన స్వాగతం పలుకుతారు. దీనినే క్రైస్తవులు గుడ్ ఫ్రైడే కు ముందు మట్టల పండుగగా ఆచరిస్తారు. పండుగను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లోని విశ్వాసులు ఈత మట్టలను చేత పట్టుకుని క్రీస్తు ఆరాధన గీతాలను ఆలపిస్తూ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

## చిన్నారికి సూపర్ మెమరీ.. ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు

- జ్ఞాపకశక్తిలో అసమాన ప్రతిభ చూపిన చిన్నారి హర్షిణి



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): రెంటచింతలకు చెందిన చిన్నారి తన అసమాన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంటోంది. పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లుగా.. అద్భుతమైన జ్ఞాపకశక్తితో అదరగొడుతోంది. కేవలం నిమిషాల వ్యవధిలోనే గణిత శాస్త్రజ్ఞుల పేర్లు తో పాటు వారి శాస్త్రాల పేర్లు మొత్తం 45 పేర్లను ఒక నిమిషం 19 సెకండ్ల వ్యవధిలోనే చెప్పేసి అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. తన అద్భుత జ్ఞాపకశక్తితో ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించింది ఈ ఆరేళ్ల చిన్నారి హర్షిణి. మా చిన్నారికి మాట్లాడటం అంటే చాలా ఇష్టం. వాటన్నింటినీ రికార్డు చేసి, ఆ వీడియోను ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థకు పంపాం. దాంతో హర్షిణి ప్రతిభ గుర్తించిన సంస్థ రికార్డుకు సంబంధించిన ధృవీకరణ పత్రం, మెడల్, మెమొంటో అందించినట్లు చిన్నారి తల్లిదండ్రులు శ్యామల రవి కిషోర్ రెడ్డి, సావిత్రి తెలిపారు. మేము ఆటల ద్వారానే ఆమెకు అన్ని నేర్పించేందుకు ప్రయత్నిస్తాం. వివిధ రకాల విషయాల గురించి చెబుతాము. దీంతో ఆమెలో కంఠస్థం ధోరణి పెరుగుతుంది. చిన్నారి సాధించిన ఘనత పట్ల మేమందరం గర్విస్తున్నాం అని చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు. అంతేగాక ఆమె జ్ఞాపకశక్తి మరింతగా వృద్ధి చెందేలా మౌనికశ్రీ అకాడమీలో ప్రత్యేక శిక్షణను ఇప్పిస్తున్నట్లు వారు వెల్లడించారు. చిన్నారి తండ్రి రవి కిషోర్ రెడ్డి వ్యాపారరీత్యా నల్లపాడులో నివాసం ఉంటుండగా అమ్మ సావిత్రి గృహిణి. రికార్డు ధ్రువీకరణ పత్రాన్ని రాజ్యసభ ఎంపీ ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి చేతులు మీదుగా అందుకున్న చిన్నారి హర్షిణిని అందరూ ప్రశంసించారు.

## అమినాబాద్ లో ఘనంగా జరిగిన అభయాంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోనే అమీనాబాద్ గ్రామంలో ఆదివారం అభయాంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుండి పూజా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోనే ప్రజలంతా అభయాంజనేయ స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం 5 00 గంటలకు రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అలాగే జాతర సందర్భంగా గ్రామంలో చెక్కభజన వివిధ సంస్కృతి కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరవ సలహాదారుడు భైరపు మధుబాబు చౌదరి, సర్పంచ్ బైరపు విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ ఏంభాయ్ భూలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి గోపాల్, వీఆర్వో నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ చౌదరి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎం భాయ్ రామాంజనేయులు, టిడిపి నాయకులు సోమశేఖర్, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఎంబాయి తిరుమలేశు, రవి, శేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## రావూస్ కళాశాల విద్యార్థులను అభినందించిన : మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన రావూస్ విద్యార్థులను మైనారిటి మరియు న్యాయశాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్.ఎమ్.డి ఫరూక్ అభినందించారు. బైపిసి గ్రూపు నందు రాష్ట్రస్థాయి మార్కులు 1000 కి 991 మార్కులు సాధించిన ఆకుల మంజులత ను, ఎంపిసి విభాగములో సి. రవితేజ 1000 కి 989, బి. నాగశేషు కుమార్ 1000 కి 987 మార్కులు మరియు జూనియర్ ఎంపిసి విభగాములో 470 కి 464 మార్కులు సాధించిన ఐ. సుల్తానాను, బైపిసి విభాగములో జెవి మనోహర్ 440 కి 436 మార్కులు అలాగే సిఇసి విభాగము నందు కె. ఇందర్ 500 కి గాను 482 మార్కులు, ఎంఇసి విభాగములో 500 మార్కులను గాను 478 మార్కులు సాదించిన జె. తులసినాథ్ను అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయిలో నంద్యాల జిల్లా కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయడానికి కృషి చేసిన కళాశాల చైర్మెన్ శ్రీ ఎ.యం.వి. అప్పారావుని డైరెక్టర్ ఎ. మోనిచంద్రని మంత్రి ఫరూక్ అభినందించారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

## నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్మానుష్యమైన ప్రదేశాల్లో పోలీస్ డ్రోన్ల నిఘా



నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్ ): జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో క్రైమ్ ప్రోన్ ఏరియా ల పై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి నేరాలకు అడ్డుకట్టు వేస్తున్న జిల్లా పోలీసులు. నేషనల్ హైవే చుట్టుప్రక్కల ఉన్న నిర్మానుష్యమైన ప్రదేశాల్లో డ్రోన్లు నిఘా ఏర్పాటుచేసి, అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డు కట్టు వేస్తున్నారు.గంజాయి వినియోగం, పేకాట శిబిరాలు, నాటుసారా తయారీ,బహిరింగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ సృష్టించిన వారిపై, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్ మొదలగు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలను డ్రోన్ లతో చేపడుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై కేసుల%ౄ

## ఇంటర్మీడియట్ బైపీసీలో 934 మార్కులు సాధించిన మానస వర్ష



నూజివీడు ప్రతినిధి ఏప్రిల్ 13 శుభోదయం న్యూస్: బాపులపాడు మండలం పెరికిడు గ్రామ జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు బండారు లక్ష్మీ ప్రసన్న గారి కుమార్తె మానస వర్ష ఏలూరు శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ (బైపీసీ) లో 934 మార్కులు సాధించిన సందర్భంగా గన్నవరం నియోజవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు గారు బాపులపాడు మండల అధ్యక్షులు వడ్డి శివ నాగేశ్వరావు గారులి హనుమాన్ జంక్షన్ టౌన్ ప్రెసిడెంట్ షేక్ అహ్మద్ గారు జనసేన పార్టీ సీనియర్ నాయకులు వడ్డి శేఖర్ గారలి , జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు, జనసైనికులు మానస వర్ష కి అభినందనలు తెలిపారు.

# రాజకీయాలు కతీతంగా పేదవారికి ట్రస్ట్ ద్వారా సేవలు



నూజివీడు ప్రతినిధి ఏప్రిల్ 13 శుభోదయం న్యూస్: రాజకీయాలకతీతంగా పేద వారికి తమ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తామని స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ అన్నారు. ఈ నెల 13 వ తేదీ ఆదివారం బాపులపాడు స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో అన్వీ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ఆధ్వర్యంలో జరగనున్న ఉచిత మేఘ వైద్య శిబిరం కు సంబంధించి బ్రోచర్ ను శుక్రవారం ఉదయం ట్రస్ట్ సలహాదారు డి.వి. రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం శ్రమించి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. డి.వి.రమణ మాట్లాడుతూ స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అనిర్వచనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంకా ట్రస్ట్ డైరెక్టర్ వీరమాచినేని శ్రీదేవి, బొమ్ములూరు సర్పంచ్ కాటూరి విజయభాస్కర్, దాసరి బెనర్జీ, కదగల శ్రీనివాసరావు, యనమదల సుధాకర్,వీరమాచినేని బుజ్జి, జాస్తి భూపతి, మేడేపూడి రామమోహన్ రావు,గొట్టాపు వాసు, అల్లంశెట్టి శ్రీనివాసరావు , నీలం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు నుండి వచ్చే శుక్రవారం వరకూ పవిత్ర వారం



నూజివీడు ప్రతినిధి ఏప్రిల్ 13 శుభోదయం న్యూస్: ఈ రోజు నుండి వచ్చే శుక్రవారం వరకు పవిత్ర వారంగా దేవుడు పడిన శ్రమల కాలంలో ప్రేమ దయ తాగ్యం ఈ మూడు భాగాల్లో ప్రభు మనకోసం మన పాపల కోసం అయన సిలువలో మరణించారు అని స్థానిక జ్యోతినగర్ ఆర్ సి ఎం ఫాదర్ చేబ్రోలు జోషప్ తంబి తెలిపారు పెరికీడు నిత్య సహాయ మత టవర్ నుండి మట్టల ఆదివారం సందర్భంగా మట్టలు చెత



పట్టుకుని యుదుల రాజుకు జయహో దావీదు తనయునికి హొసన్నా అంటు నాదలు చేసుకుంటూ పండుగ జరిగింది ఈ కార్యక్రమంలొ జె ఎం జె సిస్టర్స్ ఆంథోనమ్మ సిస్టర్ మంజుల గుడిసె రాజు ప్రత్తిపాటి యేసుపాదం రాయప్ప సుధీర్ సురేష్ విశ్వాసులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరపురంలో చలివేంద్రం ఏర్పాటు




గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్):ఏప్రిల్ 13బాపులపాడు మండలం,కోడూరుపాడు గ్రామ పంచాయతీ,పరిధి ఉమామహశ్వర పురంలో వేసవికాలం దృష్ట్యా దాహార్తికి ఎవరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో గ్రామపర్టీ సెక్రటరీ పూడి శివ చలివేంద్రం ఏర్పాటు చేసారు.ఈ చలివేంద్రమును మాజీ గ్రామ సర్పంచ్ ఏ.సూరబాబు చేతుల మీదగా ప్రారంభించారు .ఈ కార్యక్రంలో జి.అచ్చియ్య,జి.శ్రీను,కే.రవి,ఏ.వెంకటేశ్వరావు,జి.రాంబాబు,గ్రామపర్టీ పార్టీ అధ్యక్షులు కే.వెంకన్న, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరపురంలో చలివేంద్రం ఏర్పాటు



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్):ఏప్రిల్ 13: బాపులపాడు మండలం, కోడూరుపాడు గ్రామ పంచాయతీ,పరిధి ఉమామహశ్వర పురంలో వేసవికాలం దృష్ట్యా దాహార్తికి ఎవరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో గ్రామపర్టీ సెక్రటరీ పూడి శివ చలివేంద్రం ఏర్పాటు చేసారు.ఈ చలివేంద్రమును మాజీ గ్రామ సర్పంచ్ ఏ.సూరబాబు చేతుల మీదగా ప్రారంభించారు .ఈ కార్యక్రంలో జి.అచ్చియ్య,జి.శ్రీను,కే.రవి,ఏ.వెంకటేశ్వరావు,జి.రాంబాబు,గ్రామపర్టీ పార్టీ అధ్యక్షులు కే.వెంకన్న, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవ తో డివైడర్ సమస్య పరిష్కారం



విజయవాడ రూరల్ గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్):గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చొరవతో డివైడర్ సమస్య పరిష్కారం అయ్యింది.ప్రసాదంపాడు గ్రామంలోని రవీంద్ర భారతి స్కూల్ దగ్గర ఉన్న డివైడర్ కటింగ్ ను అధికారులు శనివారం ఆకస్మికంగా మూసి వేశారు. డివైడర్ మునివేయటం వల్ల ఈ దారిలో వెళ్లే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుండటంతో



టీడీపీ నాయకులు గూడవల్లి నరసింహారావు, బొప్పన హరికృష్ణలు సమస్య ను ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టికి తీసుకువెళ్లి దీన్ని తిరిగి తెరిపించాలని, వాహన చోదకుల ఇబ్బందులను ఎమ్మెల్యే కు వివరించారు. సమస్య పై సానుకూలంగా స్పందించిన అయన సంబంధిత అధికారులతో మాట్లాడి 24 గంటల్లోపు తిరిగి డివైడర్ కటింగ్ ను తెరిపించారు. ప్రయాణికుల సమస్యలపై సత్వరమే స్పందించి సమస్య ను పరిష్కరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ కు ప్రసాదంపాడు గ్రామ ప్రజలు తరఫున గూడవల్లి నరసింహారావు, బొప్పన హరికృష్ణ తదితరులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## : ఘనంగా ప్రారంభమైన బాపులపాడు ప్రీమియర్ లీగ్

### టోర్నమెంట్ను ప్రారంభించిన గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికిపాటి శివశంకర్



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్):ఏప్రిల్ 13బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ పట్టణం లో బాపులపాడు ప్రీమియర్ లీగ్(బీపీల్) ఏర్పాటు చేసిన జనసేన నాయకులు గణేష్ బబ్లు నిర్వహిస్తున్న 30 టీమ్స్ తో కూడిన క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన నాయకులు గరికిపాటి శివ శంకర్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ యువత తప్పు దోవ పట్టకుండా, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడా రంగాన్ని ప్రోత్సహించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు యువతకు మరెన్నో నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు జనసేన నాయకులు గణేష్ బబ్లు మాట్లాడుతూ ఈ క్రికెట్ పోటీలకు సహకరిస్తున్నటువంటి మిత్రులకు, బాపులపాడు మండలంలోని ప్రముఖులకు, క్రీడాభిమానులకు క్రీడలు స్ఫూర్తిదాయకంగా తీసుకొని చెడు వ్యసనాలకు పోకుండా ఈ టోర్నమెంట్ను ఆస్వాదిస్తూ, బాపులపాడు ప్రీమియర్ లీగ్ ను విజయవంతం చేయాలని ఈ క్రికెట్ పోటీలు వారం రోజులు పాటు జరుగుతాయని బహుమతి ప్రధానోత్సవము గన్నవరం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు ఆధ్వర్యంలో జరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్టుగా జాతీయ అవార్డ్ అందుకున్న విజయ్ గోగులమూడి



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్):కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం చిన్న ఆవుటపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాయామ ఉపాధ్యాలుయు, అంతర్జాతీయ క్రీడాకారుడు, సీనియర్ జర్నలిస్ట్ గోగులమూడి విజయ్ కుమార్ ఉత్తమ క్రీడా జర్నలిస్ట్ గా రెండు తెలుగు రాష్ట్రాలనుండి జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కాలక్షేత్రంలో నిర్వహించిన ఉత్తమ జర్నలిస్ట్ ల ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కరక్రమం కనుల విందుగా కొనసాగింది. క్రీడల పట్ల ప్రజలకు అవగాహనను పెంచుతూ, క్రీడలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ క్రీడలను మరింత ఆసక్తికరంగా ను




వినోదంగా కథనాలు రాస్తూ క్రీడాకారులను ఉత్తేజ పరుస్తున్నందుకు గాను క్రీడా విభాగంలో ఉత్తమ క్రీడా జర్నలిస్ట్ గా జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 48వ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ ముఖ్య అతిథిగా విచేశారు. భవిష్యత్తులో జర్నలిజం లో ఇంకా అత్యుత్తమ జర్నలిస్టుగా ఎదిగి మరెన్నో జాతీయ అవార్డులను సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ విజయ్ కుమార్ కి జాతీయ పురస్కారం, 5వేల రూపాయల నగదు ను, ప్రశంస పత్రాన్ని అందజేశారు.

## ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతాం మండల ఎస్సై మహమ్మద్ రఫీ



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): ఇసుక అక్రమ రవాణా స్థావరాలు పై ఉక్కు పాదం మోపుతామని మండల ఎస్సై మహమ్మద్ రఫీ తెలియజేశారు. మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ రఫీ ఆదివారం మాట్లాడుతూ గృహ నిర్మాణాల అవసరాలకు మాత్రమే మండల పరిధిలో ఉన్న గ్రామా నివాసులు ఇసుక ఉపయోగించుకోవాలని ఉచిత ఇసుక విధానం ముసుగులో పెన్నా పరివాహ గ్రామాలైన మాచుపల్లి, దేగన వారి పల్లి, లింగంపల్లి,టక్కోలి గ్రామాల నుండి ట్రాక్టర్ల ద్వారా కడప రవాణా జరుగుతున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని ఆ ప్రాంతాలలో దాడులు నిర్వహించి ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామని ఇప్పటికే కొన్ని స్థావరాలపై నిఘా వేసి ఉంచామని ఆయన అన్నారు.

## భక్తిశ్రద్ధలతో బాకరాపేట నడివీది గంగమ్మ జాతర



సిద్ధవటం మండల రిపోర్టర్ జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామ బస్టాండ్ వద్ద వెలసిన శ్రీ నడివీధి గంగమ్మ అమ్మవారి జాతర ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.బాకరాపేట గ్రామస్తుల ఆధ్వర్యంలో అమ్మవారిని పసుపు కుంకుమ,పుష్ప మాలలు, నిమ్మకాయల మాలతో సుందరంగా అలంకరించారు గుడిని మామిడి ఆకులు, వేపాకు,గజమాలలతో అలంకరించారు.మహిళలు భోనాలు వండి నెత్తిన పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.భక్తులు వేకువజాము నుంచే వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## : బడుగు, బలహీన వర్గాలకు నూతన కమిటీల్లో పెద్దపీట వేస్తాం

## గన్నవరం నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వడ్రాణం హరిబాబు నాయుడు





గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించాలిగన్నవరం నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వడ్రాణం హరిబాబు నాయుడుకుటుంబ సాధికార సారదుల వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని, కె.ఎస్.ఎస్ ల నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించి, పార్టీ రాష్ట్ర నాయకత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి పర్యవేక్షిస్తుందని గన్నవరం నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వడ్రాణం హరిబాబు నాయుడు అన్నారు. అందువల్ల ప్రతి నాయకుడు ఈ కుటుంబ సాధికార సారథుల నియామకాన్ని సీరియస్‌గా తీసుకోవాలని చెప్పారు.ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారి ఆదేశాల మేరకు నిడమానూరు గ్రామంలోని విజయవాడ రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కుటుంబ సాధికార సారథులతోపాటు తెలుగుదేశం పార్టీ సంస్థాగత పదవుల నియామకాల పై విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ళ చిన్న రామారావు అధ్యక్షతన ఈరోజు సాయంత్రం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వడ్రాణం హరిబాబు నాయుడు మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండలంలో కుటుంబ సాధికార సారథుల నియామకాలను త్వరితగతిన పూర్తిచేయాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి 60 ఓట్లకు ఇద్దరు కుటుంబ సాధికార సారథులను నియమించాలని తెలిపారు. రాష్ట్ర కమిటీ, పార్లమెంట్ కమిటీ, నియోజకవర్గ కమిటీ, గ్రామ కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు ప్రతి ఒక్కరు పార్టీలో కె.ఎస్.ఎస్ లుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. కుటుంబ సాధికార సారథులుగ నియమించబడే వారికి తప్పనిసరిగా పార్టీ సభ్యత్వం ఉండాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ లోపు కె.ఎస్.ఎస్ నియామకాలు పూర్తి చేసి, 20వ తేదీలోపు బూత్ కన్వీనర్, కో-కన్వీనర్ మరియు గ్రామ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ ఈ విధానంపై చాలా నిశితంగా పరిశీలిస్తున్నారని, అందువల్ల ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి కమిటీల నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ విధానంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే పార్టీ కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) బలోపేతం చేసేందుకు కమీటీల నిర్మాణం అత్యవసరమని అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కుటుంబ సాధికార సారథుల పాత్ర కీలకంగా ఉండబోతుందని వివరించారు. ఏప్రిల్ 15వ తేదీ లోపు కుటుంబ సాధికార సారథుల నియామకం పూర్తి చేయాలని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కోనేరు సందీప్, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గూడవల్లి నరసింహారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కోనేరు నాని, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, క్లస్టర్ ఇన్చార్జీలు బొప్పన హరికృష్ణ, కానూరు యుగంధర్, కృష్ణాజిల్లా అంగన్వాడి డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు పొదిలి లలిత, రామవరప్పాడు గ్రామ ఉపసర్పంచ్ అద్దేపల్లి సాంబశివ నాగరాజు, విజయవాడ రూరల్ మండల టిడిపి ఉపాధ్యక్షులు దాసరి మహేష్, రామవరప్పాడు గ్రామ టిడిపి అధ్యక్షులు నబిగాని కొండయ్య, ఎనికేపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు చాగంటిపాటి కృష్ణ, నిడమానూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బండి వెంకట్రావు, గూడవల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాస్, ప్రసాదంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు పోలిశెట్టి రమణ, టిడిపి సీనియర్ నాయకులు కోనేరు వెంకటనారాయణ, గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్, విజయవాడ విజయవాడ రూరల్ మండల తెలుగు యువత అధ్యక్షులు గంపా శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిద్ధవటంలో మెగా వైద్య శిబిరం

సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించకొని సోమవారం సిద్ధవటం లో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ నేషనల్ డివిజన్ ట్రస్ట్ ప్రతినిధులు లోకేష్. శివప్రసాద్ పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ 138వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే వైద్య శిబిరం సిద్ధవటంలోని దిగువపేట ప్రధాన రహదారి లోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉదయం 9 గంటలకు మొదలవుతుందన్నారు. వైద్య శిబిరంలో కడప నగరానికి చెందిన ప్రముఖ వైద్యులచే చిన్నపిల్లలు, చెవి, ముక్కు, గొంతు, షుగర్, థైరాయిడ్, మహిళల ఆరోగ్యాలకు సంబంధించి వైద్య పరీక్షలు చేసి చికిత్సలు చేస్తారన్నారు . ఈ మేరకు సిద్ధవటం మండలంలోని ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## తేలప్రోలులో మట్టల ఆదివారం ఊరేగింపు



గన్నవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - సురేష్ (శుభోదయం:న్యూస్), ఏప్రిల్ 13 : ఉంగుటూరు మండలంలో మట్టల ఆదివారం క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. పవిత్ర తపస్సు కాలంలో క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో క్రైస్తవ దేవాలయాలు భక్తులతో కళకళలాడాయి. మండలంలోని తేలప్రోలు, జోసఫ్ నగర్‌లో మట్టలతో ఆర్సీఎం క్రైస్తవులు ప్రదక్షణగా చర్చిలోకి వెళ్లారు. ఈ సందర్భంగా క్రీస్తు పడిన శ్రమలను ధ్యానించారు. అనంతరం ఫాదర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

### అంగరంగవైభవంగా

## జరిగిన వీరవల్లి వాణీ విద్యా నికేతన్ స్కూల్ వార్షికోత్సవం



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్): కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి వాణీ విద్యా నికేతన్ స్కూల్ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ఏఎస్ ఆర్ ప్రసాద్ , కరస్పాండెంట్ నందిగం రవి కుమార్, గ్రామ ప్రముఖులు గుండపనేని ఉమా వరప్రసాద్, నందమూరి కృష్ణప్రసాద్, ఎంపిటిసి అమృతవల్లి సూర్యనారాయణ, ఉప సర్పంచ్ లంక అజయ్, మండాది రవీంద్ర, కోడేబోయిన బాబీ కలపాల శ్రీనివాసరావు,కలపాల రాజబాబు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరస్పాండెంట్ రామా సులోచన వార్షిక నివేదిక సమర్పించారు. వివిధ అంశాల్లో ప్రతీభ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ఏ ఎస్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడేలా వాణీ విద్యా నికేతన్ స్కూల్ కృషి చేస్తోందని చెప్పారు. కరస్పాండెంట్ నందిగం రవి కుమార్ మాట్లాడుతూ శారీరకంగా, మానసికంగా ,ఆత్మ స్టేర్యాన్ని , పెంపొందించే విధముగా విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు.పిల్లలు నేర్చుకునే విషయాలు సమాజానికి ఉపయోగపడేలా ఉంటాయన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుండపనేని ఉమా వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి, నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఎంపిటిసి సూర్యనారాయణ కోడేబోయిన బాబీ లు మాట్లాడుతూ పిల్లల తెలివితేటలూ, ఆలోచన నైపుణ్యాలు పెపొందించేలా బోధనా విధానం ఉండాలని. పిల్లలు కేవలం పుస్తకాలు చదువుతూ నేర్చుకోవడమే కాకుండా, ప్రయోగాత్మకంగా నేర్చుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## ఏసుప్రభువు సొంత రక్షకుడిగా అంగీకరించండి : కల్వరి వర్షిప్ సెంటర్ ఫాస్టర్ ప్రసన్నకుమార్



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్):బాపులపాడు మండలం వీరవల్లి కల్వరి వర్షిప్ సెంటర్ ఆధ్వర్యంలో మట్టల అదివారాన్ని ఘనంగా నిర్వహించారు. సండే స్కూల్ పిల్లలు, సంఘం సభ్యులు కలిసి ఏసుక్రీస్తును ఆరాధిస్తూ పాటలు ఆలపిస్తూ కొబ్బరి మట్టలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం ఫాస్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి రక్షకుడిగా అందరికీ కోరకు తన ప్రాణాలను అర్పించారని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయడానికి ర్యాలీ ప్రదర్శన నిర్వహించామన్నారు. ఏసుప్రభువు సొంత రక్షకుడిగా అంగీకరించండి అతను ఇచ్చే గొప్ప దీవెనలు అందుకోవాలని ఫాస్టర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు

## మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్ ను పరామర్శించిన.... మండల అధ్యక్షులు గంగసాని, మండల నాయకులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం వైసీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్ అనారోగ్యం కారణంగా ముక్కుకు శస్త్ర చికిత్స చేపించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఈరోజు గయాజ్ ను పరామర్శించిన వైయస్ఆర్ సీపీ పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మరియు మండల నాయకులు.. ఈ సందర్భంగా చికిత్సకు గల కారణాలు గయాజ్ ను అడిగి తెలుసుకొని ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి మళ్ళీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారితో కలిసి వస్తామన్నారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ భాషా,అంబటి కొండారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, కో-ఆప్షన్ నాయబ్ రసూల్,నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ శ్రీనివాసులు, సోషల్ మీడియా అధ్యక్షులు మర్రి రాజు,పట్టణ యూత్ అధ్యక్షులు తుపాకుల ఆంజనేయులు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం 80 నాయబ్ రసూల్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి,షేక్ కాలేషా, మితికెల బాలకృష్ణ,షేక్ రసూల్, ఖాజాఎస్తాన్,షేక్ వసీమ్, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు..

## కృతి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయండాక్టర్ తాడివలస దేవరాజు





చీరాల, (శుభోదయం న్యూస్): కృతి ఫౌండేషన్ అధినేత శ్రీమతి అశ్విని ఆధ్వర్యంలో కృతి పౌండేషన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చీరాల రోటరీ క్లబ్ నందు వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న వారికి పురస్కారాలు అందించారు. ముఖ్య అతిధులుగా టీడీపీ యువ నాయకులు మద్దలూరి అమర్నాథ్, జమ్మలమడక నాగ మణి, జేడీ డాక్టర్ బాబీ రాణి, చిన్న గంజాం యం.ర్.ఓ జె.ప్రభాకర రావు, సిఐ సూరేపల్లి సుబ్బారావు , మెరైన్ సి ఐ సింగిరీసు సాంబ శివ రావు. డాక్టర్ అమృతపాణి ,గౌరవ అధ్యక్షులు ఆకురాతి వెంకట వరప్రసాద్ రావు పాల్గొన్నారు. వైద్య, సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ తాడివలస దేవరాజు కు డాక్టర్ ఏ పి జే అబ్దుల్ కలాం జాతీయ సేవ రత్నా అవార్డుతో సత్కరించారు.ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు మద్దులూరి అమర్నాథ్ మాట్లాడుతూ కృతి ఫౌండేషన్ ఐదు సంవత్సరాలుగా చేస్తున్న సేవలను కొనియాడి, చీరాలలో జరుగు సేవా కార్యక్రమాలకి కృతి ఫౌండేషన్కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ కృతి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చీరాలలో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ సభ్యులు, ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల లోనే వివిధ సేవా రంగాలలో ఉన్నటువంటి ప్రముఖులకు అవార్డు అందచే,సి వారి సేవలను తెలియజేశారు.

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవకు శుభాకాంక్షలు తెలియజేసిన..... వరికూటి చిరంజీవిగుత్తి రాజా



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): టిడిపి నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్తం యారవ శ్రీనివాసులు సతీమణి శ్రీమతి యారవ రమాదేవి కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పామూరు పట్టణ టిడిపి నాయకులు వరికూటి చిరంజీవి మరియు గుత్తి రాజా ఇరువురు కలిసి యారవ రమా శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల చైర్మన్ గుత్తి కొండలరావు, గుత్తి సాయి గుత్తి పవన్, గుత్తి సురేష్ (మాస్టర్), గుత్తి మహి రాయల్, గుత్తి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించండి జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్ ): ఆదివారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు సి.శ్రీదేవి, శ్రీరామమూర్తి, శివశంకర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఏ. శ్రీదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు దాదాపు 1500 రోగులు వస్తుంటారని వచ్చే రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు ఉండడంతో పాటు డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, త్రాగునీటి వసతి, మౌలిక సదుపాయాల మరమ్మతులను హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నిధుల నుండి వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డాక్టర్లు అందరూ కూడా అందుబాటులో ఉండి పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రికి ఒక గుర్తింపు తీసుకురావాలన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు పేద ప్రజలు వైద్యం కోసం ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న వసతులను మరింత పటిష్టం చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. హాస్పటల్లో పారిశుధ్య లోపం, టాయిలెట్ల నిర్వహణ లేకపోవడం, త్రాగునీటి సమస్య, పరికారాలు లేకపోవడం, పరికరాలు ఉంటే టెక్నీషియన్స్ లేకపోవడం తదితర లోపాలు ఉన్నట్లు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు కమిటీ దృష్టికి తీసుకొచ్చారని ... వీటన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో సమకూర్చాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు.

## కల్లాల్లో పంట రైతు కంట కన్నీరు



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో చీఫ్ - ఉప్పాల మురళి (శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా అకాల వర్షం రైతుల కంట కన్నీరు కురిపిస్తుంది. వ్యవసాయం పనులు ముమ్మరంగా సాగుతున్న వేళ అకాల వర్షం రైతన్నను ముంచేస్తుంది. వేరుశనగ మినుము వరి పంట లు నూర్పిడి స్థాయిలో పొలాల్లోనే ఉన్నాయి. అయితే అనుకోకుండా వచ్చిన వర్షంతో రైతన్నలు వాటిని కాపాడుకోవడానికి నాన్న వేతన పడుతున్నారు. పట్టాలు కప్పుకుని పంటను కాపాడుకోవాలని వారు పడుతున్న ఆరాటం చూసి ప్రతి ఒక్కరికి కంట నీరు వస్తుంది. కొంతసేపటి నుంచి కురుస్తున్న వర్షం ఈదురు గాలులకు రైతన్నలు నరకయాతన అనుభవిస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలికంగా రద్దు : జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల, (శుభోదయం న్యూస్) : ఈనెల14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలియ జేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినముగా ప్రకటించి నందున సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుండి అర్జీలు ఇవ్వడానికి ప్రజలురావద్దని ఆయన ఆ ప్రకటనలో తెలియజేసారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా కుల గణన లెక్కలు తేలే వరకు ఉద్యమిస్తాం



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో చీఫ్ - ఉప్పాల మురళి (శుభోదయం న్యూస్) : బిసి సమన్వయ కమిటీ బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా బిసి సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు బి ఎస్ పి పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొని కార్యక్రమానికి ఎంతో మంది జనాభా అధిక సంఖ్యలో బాపట్ల జిల్లా కేంద్రంలో పూలే జయంతి వేడుకలకు హాజరు కావడం బహుజనులకు గర్వకారణం అన్నారు అదేవిధంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు విజయవంతం చేయడం చాలా సంతోషదాయకం అన్నారు ప్రతి ఒక్కరికి కూడా



పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిసి సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు బీఎస్పీ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రజాసంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## శ్రీ శ్రీ శ్రీ స్తంభాల గిరి ఈశ్వరయ్య స్వామి అంకురార్పణ ద్వోజారోపణకార్యక్రమం



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం దేవుడు వెల్లంపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ స్తంభాల గిరి ఈశ్వరయ్య స్వామి ఆలయము నందు అంకురార్పణ ద్వోజారోపణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నెంబర్ మాజీ జెడ్పిటిసి వేలేశ్వరం రామచంద్ర నాయుడు ఆలయం ఈవో శ్రీనివాసులు డక్కిలి ఎస్ఐ శివశంకర్ మాట్లాడుతూ రేపు అనగా 13, 14, 15, 16 తేదీల్లో జరుగు తిరునాళ్ల కార్యక్రమానికి విచ్చేయు ప్రజలకు ఎటువంటి అవాంతనీయ సంఘటనలు జరగకుండా ఎటువంటి లోటుపాట్లు లేకుండా వారికి అన్ని విధాల సౌకర్యంలో కలిగిస్తామని దేవుడు దర్శనార్థం ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునేలా ప్రజలకు క్యూలు అందుబాటులో ఉన్నాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది, పోలీసువారి సిబ్బంది, మున్సిపాలిటీ వాళ్లు సిబ్బంది, విద్యుత్ వారు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శ్రీ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఘన నివాళులర్పించారు



గోదావరిఖని - సురేష్, (శుభోదయం న్యూస్) గోదావరిఖని బస్టాండ్ ఎదుట అజాతశత్రువు, అందరివాడు, మంథని ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభాపతి స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా, ఆయన స్మృతిని స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు.గౌరవనీయ ఎమ్మెల్యే ఏం.ఎస్. రాజ్ ఠాకూర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్ర రాజకీయాలలో





అపూర్వ ముద్ర వేసిన మహనీయుడు. ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితమిచ్చిన సుపరిచిత నాయకుడు. ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి. మంథని, గోదావరిఖని ప్రజల హృదయాలలో ఆయన అమరుడై ఉన్నారు. ఇటువంటి మహనీయుని స్మరణ మనకు గొప్ప గౌరవం అని పేర్కొన్నారు.వర్ధంతి కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మాలలు సమర్పించి, ఘన నివాళులు అర్పించారు.

## చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన.... లోడే రఘు బిచ్యా నాయక్ లను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 13 (శుభోదయం న్యూస్): చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన నారాయణపురం మండలం జనగాం గ్రామం చెందినన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోడే రఘు మెగావత్ బిచ్యా నాయక్ కి భారీ గజ మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ ఎంపిటిసి సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మల్లయ్య ,ఎర్ర లక్ష్మయ్య,గొందిగళ్ళ యాదయ్య, తొలుపూరి యాదగిరి,శనిగల సైదులు, మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,మంచాల దశరథ,నాతి నరేష్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,భైకానీ కృష్ణ,జక్కల మల్లేష్,బొంగు నవీన్,అన్నమోని శివ,భువనగిరి ఫేరోజ్ ,భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ గజ్జలమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూర్ మండల కేంద్రంలోని గజ్జలమ్మ జరిగిన రథోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ



నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి.ఈ సందర్భంగా కుస్తీ పోటీల విజేతలకు బహుమతులు అందించిన పోచారం ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల నాయకులు ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు, యువజన నాయకుడు శశికాంత్,నాయకులు అవారి గంగారం,సందీప్ పాటిల్, ఆరిఫ్,కొరిమే రఘు,తదితరులు పాల్గొన్నారు.

## పూలే జయంతి రోజున భారీగా అన్నదాన కార్యక్రమం బీసీ సమన్వయ కమిటీ బీఎస్పీ పార్టీ నాయకులు




ఉమ్మడి గుంటూరు జిల్లా, బ్యూరో చీఫ్ – ఉప్పాల మురళి (శుభోదయం న్యూస్): బీసీ సమన్వయ కమిటీ నాయకులు బీఎస్పీ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా బాపట్ల చీల్ రోడ్ సెంటర్ పూలే విగ్రహం వద్ద భారీగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలో పూలే జయంతి వేడుకలకు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీసీ సమన్వయ కమిటీ నాయకులు బీఎస్పీ పార్టీ నాయకులు,

## కొండపి ఎస్సి బాలుర వసతి గృహాన్ని అస్మిక తనిఖీ చేసిన: మంత్రి డోల

టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : కొండపి నియోజకవర్గ కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదివారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ వసతి గృహాలు గురుకులాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నామన్నారు. పేదల విద్య కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరాయిస్తుందన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నామన్నారు. గత పది సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ఇంటర్లో వృత్తీర్ణత శాతం పెరిగిందన్నారు. ప్రధానంగా నారా లోకేష్ విద్యాశాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనమన్నారు. లోకేష్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తు సురక్షితంగా ఉందన్నారు.

## రాజ్యాంగాన్ని మారిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు..

కేంద్ర ప్రభుత్వము రాజ్యాంగాన్ని మారిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మండల పార్టీ అధ్యక్షుడు రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ఆదివారము నియోజకవర్గ పరిధిలోని పుట్టపల్లి తదితర గ్రామాల్లో ఏఐసీసీ ఆదేశానుసారము తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్, కార్యక్రమం పై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని, అందులో భాగంగానే రాజ్యాంగం మార్చాలనే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు,రాజ్యాంగ మార్చితే ఎస్సీ ఎస్టీల హక్కులను కోల్పోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు, అందుకే ప్రజలందరినీ చైతన్య పరుస్తున్నామని అన్నారు, ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి ప్రతి ఇంటికి వెళ్ళి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామని ఆయన చెప్పారు,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ కుట్రను తిప్పికొట్టాలని ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెక్కరి అనిత ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు నరేష్ కుమార్,పుట్టపల్లి గ్రామ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి , యూత్ ప్రెసిడెంట్ నాగరాజు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి , ఎండీ, సలాం , శేఖర్ , బాబు , కొండన్న , హనుమంత్ రెడ్డి, వెంకటస్వామి యాదవ్ , రామ్ రెడ్డి , కృష్ణ రెడ్డి , మరియు రాజు, నరేందర్, చెన్నకేశవులు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.అలాగే మండల పరిధిలోని పెద్ద రాజమూర్ చిన్న రాజమూరు గ్రామంలో కూడా కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రాంపండు, వేణుగోపాల్ రెడ్డి,గోపాల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పే బ్యాక్ సొసైటీ ని ఆచరించి అంబేద్కర్ను మనలోనే ఆవిష్కరించుకుందాం





మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్):భారత దేశంలో వేల సంవత్సరాల నుండి అణిచివేతకు గురవుతూ హక్కులకు దూరం అవుతూ ఆత్మగౌరవం అనే పదం తెలియక అంటరానితనంలోనే మౌనంగా మగ్గిపోతున్న బహుజనులకు .. మూక్ నాయకుడై ప్రశ్నించడం నేర్పించి, అణిచివేత పై పోరాటాన్ని నడిపించి , ఆత్మగౌరవం ఒకరు ఇచ్చేది కాదు మనం సాధించుకునేది అది మన హక్కు అని వెలుగెత్తి చాటి ఈ బహుజనలకు ఆత్మ గౌరవం అందించి, హక్కులను, అందించి వారి అభివృద్ధికి వారి అధికారానికి, ప్రతీకగా గర్వంగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , బహుజనులు ఎవ్వరికంటే తక్కువ కాదు వారు ఆర్థికపరంగా, అధికార పరంగా, సామాజికంగా ఎదగాలని తను ఎన్నో కలలు కని తను కన్న కలలను సహకారం చేయడానికి, తనే సారథై, తనే వారథై, తనే జ్ఞానమై ,తనే త్యాగమై,తనే శ్రామికుడై, తానే నాయకుడై, అన్ని తానై ఈ బహుజనుల అణిచివేత నుండి అంటరానితనం నుండి విముక్తి చేసి హక్కులను అందించి వాళ్ళ అభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఈరోజు ఆయన త్యాగం మీదనే ఈ బహుజనులు ఉద్యోగ రంగాలలో, రాజకీయా రంగంలలో, వ్యాపార రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుతూ గౌరవ ప్రతిష్టలు పొందుతున్నారు ఆర్థికపరంగా అగ్రవర్ణ ధనవంతులతో సమానంగా పోటీపడుతూ తమ మార్క్ ను ఈ స వ ా జ ం ె ఎ ముద్రిస్తున్నారు..ఇంత గొప్ప మార్పు కు నాంది పలికిన మహానుభావుడు అంబేద్కర్ ఈ బహుజన సమాజ నుంచి తిరిగి ఏమి ఆశించాడో తెలుసా .. తన చివరి రోజుల్లో తాను ఈ బహుజన సమాజ నుంచి అభివృద్ధి చెందిన వ్యక్తుల నుంచి వారి ఆశించింది. అంబేద్కర్ గారి మాటలలో.. నా ఆశయం ఇంకా మిగిలే ఉంది అది మీరు నెరవేరుస్తారని ఆశిస్తూ చెబుతున్నా నన్ను మీరు మళ్ళీ మీలోనే ఆవిష్కరించుకోండి పే బ్యాక్ సొసైటీ ఆచరించి నేనిచ్చిన హక్కుల ద్వారా బహుజన సమాజం నుండి ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించిన వారు ఎవరైతే ఉన్నారో వారు మళ్లీ తిరిగి బహుజన సమాజం వైపు చూడండి మీలాగే బహుజన సమాజ నుంచి ఎంతో కొంత మందిని అభివృద్ధి వైపు నడిపించేందుకు మీరు వారికి సహకారం అందించండి ఆర్థికంగా గాని, విద్యాపరంగా గాని రాజకీయంగా గాని, మీ వలె వారు కూడా ఈ సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకునేలా మీరే మార్గంగా, మీరే మార్గదర్శులా మారి ,బహుజన సమాజాన్ని ఉన్నత స్థాయికి చేరేలా కృషి చేసినప్పుడు మళ్లీ మీరు నన్ను ఆవిష్కరించుకున్నట్లే, నన్ను మీ భావాలల్లో ఆవిష్కరించుకోని పే బ్యాక్ సొసైటీ ద్వారా బహుజన సమాజాన్ని ఉన్నత స్థాయికి ఎప్పుడైతే మీరు చేరుస్తారో అప్పుడు ఈ భీమ్రావు అంబేద్కర్ మీ భావాల్లోనే సజీవంగా ఉంటూ ..మీనుండే బహుజన సమాజానికి దిక్సూచిలా, కనిపిస్తాను..అని ఆయన బహుజన జాతి జనులను ఉద్దేశించి చేప్పిన మాటలివి..ఈరోజులలో చాలా మంది ఆ మహనీయుడు ఇచ్చిన హక్కులను మాత్రమే ఉపయోగించుకుని,ఆయన చెప్పిన ఆశయాన్ని మరచి పోతున్నారు.. ఇందులో ఇంకా బాధాకరమే విషయం ఏంటంటే ..ఇదే బహుజన సమాజం నుండి అభివృద్ధి చెందిన చాలా మంది వ్యక్తులకు బహుజన సమాజం నుండి దూరంగా ఉంటూ హుందా జీవితాన్ని అనుభవిస్తూ తమ జాతి పట్ల తన భాధ్యత ను మరిచి,ఆ మహనీయుడు అంబేద్కర్ చెప్పిన తన ఆశయాన్ని ఆచరణ లో వదిలేసి ఆయన జయంతి రోజున ఆ మహానుభావుడి విగ్రహానికి ఒక పూలమాల వేసి ఆయన ఆశయాన్ని అక్కడితోనే వదిలేస్తూ,తమ బాధ్యత తీర్చుకున్నాం అని అనుకుంటున్నారుఇలానే అందరు స్వార్థపరులా ఉన్నారని చేప్పడం లేదు.. అంబేద్కర్ గారినే దైవం గా భావిస్తూ ఆయన ఆశయాలనే ఆచరిస్తూ తమ వంతుగా బహుజన సమాజ చైతన్యం కోసం పాటు పడే గొప్ప అంబేద్కర్ వాదులు కూడా ఉన్నారు.. వాళ్ల జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా అంబేద్కర్ ఆశయాన్ని విడువని ఆదర్శ వంతమైన అంబేద్కర్ వాదులు కూడా ఇంకా ఎందరో ఉన్నారు..బహుజన సమాజం కోసం ఆ మహనీయుడు తన మొత్తం జీవితానే త్యాగం చేసిండు..ఆయన ను ఆచరించే అంబేద్కర్ వాదులు గా ఆయన చివరి రోజుల్లో మన నుండి ఆయన ఆశించిన పే బ్యాక్ సొసైటీ ఆచరించి అంబేద్కర్ను మనలోనే ఆవిష్కరించుకుందాం..జై భీమ్..రచనజిసామాజిక వేత్త:జై భీమ్ రామ్మోహన్

## రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ కొంటాం.. ఎమ్మెల్యే జిఎంఆర్

రైతులు పండించిన వరి ధాన్యమును చివరి గింజ వరకు కొంటామని తమ ప్రభుత్వము రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారము మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, ప్రారంభించినరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని తెలిపారు. రైతుల గూడా పండించిన వరి ధాన్యమును మధ్య దళారులకు అమ్మకుండగా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని ఆయన కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. అనంతరం కౌకుంట్ల మండల కేంద్రంలో కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన గుడిబండ ఉదయ్ కుమార్ రెడ్డి గారి జీస్టార్ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కార్యకర్తలు..

మండల పరిధిలోని జి నుగరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారము పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క చెక్కు లబ్ధిదారులు బుడిగే జంగం పరుశు రాములు ,18000/-వడ్డే జగదీశ్వరి 45000/-వడ్డే శీను 48000/-సుంకరి రాజు 50,000/-వీరందరికీ కూడా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదగిరిరెడ్డి,కుమ్మరి సాయిలు , మాజీ ఉపసర్పంచ్ నరహరి ,యుగేందర్ గౌడ్ ,రామశర్మ ,నాగరాజు ,సిరిగిరి పరుశురాం సిరిగిరి వెంకటేష్ ,రవీందర్ రెడ్డి మన్నెంకొండ ,ఈ యొక్క చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్ఓబి వంతెన పై వి రిగిన విద్యుత్ స్తంభం..

: దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఆర్ఓబి వందన పై గత మూడు రోజుల కిందట ఈదురు గాలులకు ఇనుప విద్యుత్ స్తంభము విరిగిన కూడా అధికారులు ప్రజా ప్రతినిధులు గాని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఆర్ఓబి వంతెన పైనుంచి కింద పడితే ప్రమాదమే అని తెలిసినా కూడా అధికారులు చూసి చూసినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధతీసుకుని ప్రమాదం జరగకుండా ఉండే ఇనుప విద్యుత్ స్తంభాన్ని మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో చేరిన విద్యార్థి సంఘం నాయకులు బాబావలి

)పట్టణంలో ప్రెస్ క్లబ్లో పిడిఎస్యు విద్యార్థి సంఘం లో చేరిన బాబావలి తో పాటు విద్యార్థులు జాజిరెడ్డి ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆశయ సాధన కోసం పనిచేస్తూ దేశంలో అందరికీ ఉచిత విద్యా ప్రభుత్వమే కల్పించాలని దానితోపాటు శాస్త్రీయమైన విద్యా విధానం కోసం,విద్యా ప్రైవేటీకరణకు కార్పొరేట్కరణకు కాషాయతరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. బాబావలి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం నిర్వహిస్తామని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాల మరియు ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వ గర్ల్స్ కళాశాల హాస్టల్స్ భవనాలు ఏర్పాటుకు పోరాటం నిర్వహిస్తామని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. డివిజన్ నుంచి పిడిఎస్యు సంఘంలో చేరిన సభ్యులు జై చంద్ర,అజయ్, సంతోష్,నరేష్,రాజు,భగత్, హసేన్,నందీష్,నరేష్ ఈ కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉమేష్ నాయక్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం:మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మండల ప్రతినిధి :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా 26, 30, 31, 32, 33వ వార్డులలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమమని మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశ ప్రజలను అవమానపరిచినట్లే అన్నారు.. బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. బిజెపి అసమర్థ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో బస్తి నుండి బజారు వరకు జై బాపు..

## మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం కు సత్కార సన్మానం

హిందూపురం:డివిజన్పశు సంవర్తక శాఖలో ఏఎహ్ఏ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం కు ఇటీవల ఇంటర్నేషనల్ అచీవ్మెంట్ నుండి డాక్టరెట్ పురస్కారం అందుకొన్న సందర్బంగా పట్టణ మెడికల్ ల్యాబ్ టెక్నీసియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఇమ్రాన్ ఖాన్ మరియు డైరెక్టర్లు ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీసియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవ ఎన్నికైన సూర్య ప్రతాప్ రెడ్డి,నవీన్ కుమార్ రాష్ట్ర మెడికల్ ల్యాబ్ టెక్నీసియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బాబాజన్ రాష్ట్ర పెసిడెంట్ రేడియోలేజీ ముఖతీయర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూడాక్టర్ షేక్ అబ్దుల్ రహీం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాడి పశువుల రైతు సేవ కేంద్రంలో మూగ జీవాలకు మరియు పాడి రైతులకు అందించిన విశిష్ట సేవలను గుర్తించిన ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేయడం అనేది మన జిల్లాకే కాకుండా మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పశు సంవర్తక శాఖకే గర్వకారణమని మా అసోసియేషన్ తరపున, సన్మానిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. పశు సంవర్తక శాఖలో డాక్టరెట్ పొందడం అంతేకాక ఒక ముస్లిం సామాజిక వర్గానికి చెందడం అనేది చాలా అరుదని మూగ జీవాలకు సేవచేయడం అనేది పరమాత్మునిపై నిజమైన విశ్వాశ సేవయని మానవులకంటే నోరులేని జంతువులు ఎంతో విశ్వాశంగా మనుషులతో ఉంటాయని అందుకే మనుషులకంటే ముందు స్వర్గంలో జంతువులు ప్రవేశిస్తాయని గ్రంధాలు చెబుతున్నాయని ఈ అవకాశం కలిగినందుకు అసోసియేషన్ తరపున చాలా గర్వంగా భావిస్తున్నామన్నారు.డాక్టరేట్ ఆవార్డు గ్రహీత డాక్టర్ షైక్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ ముందుగా మనసులో సేవ చేయాలనే భావన అలవర్చుకుని స్తోమతలేని నిరుపేద ప్రజలకు తనవంతు సహకరిస్తే పరమాత్ముని కృపవలన ప్రతిఒక్కరూ ఏదైనా సాధించగలరని పలుకుతూ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపారు.

## నూతనంగా షణ్ముఖ వారాహి ఫుడీ హబ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

కాకినాడ జిల్లా పిఠాపురంపిఠాపురం పట్టణం బైపాస్ రోడ్ నందు భారత్ పెట్రోల్ బంక్ పక్కన నూతనంగా షణ్ముఖ వారాహి ఫుడీ హబ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను కాకినాడ కూడా చైర్మన్ తుమ్మల రామస్వామి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పథంలో దూసుకు పోతున్న పిఠాపురంలో అన్ని రుచులతో కూడిన షణ్ముఖ వారాహి ఫుడీ హబ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించడం చాలా ఆనంద దాయకం అని అన్నారు.ఉద్యోగం చేసే స్థాయి నుండి పదిమందికి ఉద్యోగం కల్పించే స్థాయికి ఎదగాలన్న ఉద్దేశంతో ఈ హోటల్ పెట్టడం జరిగిందని మరింత వ్యాపార అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ సందర్భంగా హోటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ కొమ్ము రెడ్డి బాబ్జీ, మనుగ్గుల గోవింద్ రాజ్,వల్లభ శెట్టి సుబ్బారావు,దొడ్డి ప్రసాద్ మాట్లాడుతూ సుధీశుభ్రత, నాణ్యత గల ఆహారం తక్కువ రేట్లకే అందెవ్వడం జరుగుతుందని ఈ రెస్టారెంట్లో అన్ని వసతులతో కూడిన ఫ్యామిలీ భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుల సూరవరపు సురేష్, కరణంసూరిబాబు,మార్నిడి రంగబాబు,ఆర్.నాగేంద్ర,వీరబాబు, ముమ్మిడి శ్రీను,జనసేన నాయకులు హోటల్ యాజమాన్య కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ జిల్లా పిఠాపురం శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం చేబ్రోలులో దొరగారి హాస్పిటల్ దగ్గర గజరాజు సీతారామస్వామి వారి హాస్పటల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్. సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవాల వివరాలను డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని గజరావు సీతారామస్వామి ఆసుపత్రిలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని చేబ్రోలు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ చేబ్రోలు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం నిర్వహించిన ఈ కంటి వైద్య శిభిరానికి సుమారుగా 200 మంది కంటి పరీక్షలకు హాజర య్యారన్నారు. వివిధ పరీక్షల అనంతరం 80 మందికి ఆపరేషన్ల అవసరమైనట్లు డాక్టర్లు గుర్తించారన్నారు.

వీరందరికీ కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిచడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు పూజారెడ్డి, రహీమ్ మున్నిసా, రావు నవీన్ కుమార్, పి.సత్యనారాయణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాగల మూడు రోజులు ఏపిలో వానలు



అమరావతి : ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాలలో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి ఒక ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం మధ్య ప్రాంతాలు, దాని పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయంటే ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ని- యానాంలలో ఈరోజు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 - 50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది. మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ లలో ఈరోజు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. రాయలసీమలో ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30 -40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో రాగల రెండు రోజుల్లో వేడి, తేమతో కూడిన వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. తరువాత మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశముంది. రాయలసీమలో రాగల రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలో గణనీయమైన మార్పులేదు. తర్వాతి మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పముగా తగ్గే అవకాశముంది.

## అనకాపల్లి అగ్ని ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి




తాడేపల్లి,: అనకాపల్లి జిల్లాలో పెను విషాదం చోటు చేసుకుంది. కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామ శివారులో బాణా సంచా తయారీ కేంద్రంలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది మరణించారు. ఈ విషాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు మరణించడం, మరికొందరు తీవ్రంగా గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ ప్రమాదంలో మరణించిన, గాయపడ్డ వారి కుటుంబాలకు తోడుగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నాయకులను ఆదేశించారు. క్షతగాత్రులకు మంచి వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలు తిరిగి కోలుకునేలా అన్నిరకాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేశారు.

## దేశ చరిత్రలో ఘోర అధ్యాయం: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: జలియన్‌వాలా బాగ్ హత్యాకాండ భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో అత్యంత ఘోరమైన అధ్యాయం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఏప్రిల్ 13 తో జలియన్‌వాలా బాగ్ ఘటనకు 105 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తదితరులు జలియన్‌వాలా బాగ్ అమరులకు నివాళులు అర్పించారు. ఒక ట్వీట్‌లో ప్రధాని మోదీ జలియన్‌వాలా బాగ్ ఘటనలో వీరుల త్యాగం మనలో దేశభక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 13న 'జలియన్‌వాలా బాగ్ దివస్' జరుపుకుంటారు. 1919లో జరిగిన ఈ ఘటన బ్రిటిష్ వలస పాలనలో భారతీయుల విషయంలో జరిగిన అత్యంత క్రూరమైన దాడులలో ఒకటిగా చరిత్రలో నిలిచింది. నాడు పంజాబ్‌లోని అమృత్‌సర్ లోని జలియన్‌వాలా బాగ్ గార్డెన్‌లో బ్రిటిష్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఆదేశాల మేరకు నిరాయుధ ప్రదర్శనకారులపై సైనికులు తూటాల వర్షం కురిపించారు. ఈ ఘటనలో వెయ్యిమందికిపైగా జనం ?ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ హత్యాకాండ తర్వాత మహాత్మా గాంధీ నాయకత్వంలో అహింసా ఉద్యమం బలపడింది. జలియన్‌వాలా బాగ్ ఘటన బ్రిటిష్ వలస పాలకుల క్రూరత్వాన్ని తెలియజేస్తుంది.

## రూ. 661 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) కేసులో రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్‌కు చెందిన ఈ ఆస్తులలో ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్, ముంబైలోని పలు ప్రాంగణాలు, లక్నోలోని ఒక భవనం ఉన్నాయి. ఏజెఎల్, యంగ్ ఇండియన్‌పై మనీ లాండరింగ్ కేసులో ఈడీ ఈ చర్యలకు ఉపక్రమించింది. ఏజెఎల్ నేషనల్ హెరాల్డ్ న్యూస్ ప్లాట్‌ఫారం (వార్తాపత్రిక, వెబ్ పోర్టల్)నకు ప్రచురణకర్తగా యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ యంగ్ ఇండియన్‌లో 38 శాతం వాటాలతో అధిక వాటాదారులుగా ఉన్నారు. ఈడీ తన దర్యాప్తులో.. ఉద్దేశపూర్వకంగా యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ప్రయోజనం చేకూర్చేదిగా పనిచేసిందని ఈడీ ఆరోపించింది. సంస్థ విలువను గణనీయంగా తక్కువగా అంచనా వేసి , రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులను ఏజెఎల్ సేకరించిందని ఈడీ గుర్తించింది. రూ. 18 కోట్ల వరకు బోగస్ దానాలు, రూ. 38 కోట్ల వరకు బోగస్ అడ్వాన్స్ అద్దె, రూ. 29 కోట్ల వరకు బోగస్ ప్రకటనల రూపంలో అక్రమంగా రాబడిని సంపాదించుకునేందుకు యంగ్ ఇండియన్ ప్రయత్నించిందని ఈడీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఏజెఎల్ కేసులో రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఏజెఎల్‌కు నోటీసులు జారీ చేసింది.

# భారతీయులే లక్ష్యంగా ట్రంప్ మరో బాంబు

### గ్రీన్‌కార్డుదారులైనా, హెచ్-1బీ వీసాదారులైనా అనుక్షణం ఐడీ వెంట ఉంచుకోవాల్సిందే మర్చిపోతే జరిమానాలు, కఠినచర్యలు అమల్లోకి వచ్చేసిన కొత్త రూల్స్




అమెరికాలోని మనోళ్లపై తెంపరి ట్రంప్ మరో బాంబు పేల్చారు. గ్రీన్‌కార్డు, హెచ్1బీ వీసాలపై అక్కడ చట్టబద్ధంగా నివసిస్తున్న భారతీయులే లక్ష్యంగా మరో వేధింపుల పర్వానికి తెరతీశారు. వాళ్లు నిరంతరం తమ ఐడీ కార్డును విధిగా వెంట ఉంచుకోవాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు కఠిన నిబంధనను శుక్రవారం (ఏప్రిల్ 11) నుంచే అమల్లోకి తెచ్చింది. లేదంటే జరిమానాలతో పాటు కఠినచర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఇంకా ప్రభుత్వం వద్ద నమోదు చేసుకోని అక్రమ వలసదారులను గుర్తించడంలో ప్రభుత్వానికి దోహదపడుతుందంటూ అక్కడి న్యాయస్థానం కూడా ఈ కఠిన నిబంధనకు పచ్చజెండా ఊపింది. అమెరికా పౌరసత్వంలేని 18 ఏళ్లు నిండిన వారంతా తమ చట్టబద్ధ నివాసానికి సంబంధించిన ఐడీ కార్డును 24 గంటలూ వెంట ఉంచుకోవాల్సిందేనని కొత్త నిబంధన సూచిస్తోంది.

విదేశీయుల నమోదు చట్టం (1940)లోని ఈ విదేశీయుల నమోదు ఆవశ్యకత (ఏఆర్ఆర్) నిబంధనలు గతంలో ఉన్నవే. కానీ వాటిని ఏనాడూ అమలుచేయలేదు. కోర్టు అనుమతితో కోట్ల మంది అక్రమవలసదారులే లక్ష్యంగా ఈ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని ట్రంప్ సర్కారు నిర్ణయించింది. హోంల్యాండ్ సెక్యూరిటీ మంత్రి క్రిస్టీ నోయెమ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఈ మేరకు వెల్లడించారు. అమెరికాలో ప్రస్తుతం దాదాపు 54 లక్షల మంది భారతీయులున్నారు. 2022 గణాంకాల ప్రకారం 2.,2 లక్షల మంది భారతీయులు అక్కడ అక్రమంగా నివసిస్తున్నారు. అయితే మొత్తం అక్రమ వలసదారుల్లో వీరు కేవలం 2 శాతమేనని సమాచారం.

### ఏమిటీ నిబంధనలు ?

అక్రమంగా వలస వచ్చిన విదేశీయులు, చాన్నాళ్లుగా అమెరికాలో అక్రమంగా ఉంటూ ఇప్పటిదాకా వివరాలు నమోదు చేసుకోని వలసదారులను గుర్తించి దేశం నుంచి బహిష్కరించడమే లక్ష్యంగా ఈ కఠిన నిబంధనలను తెచ్చారు. వాటి ప్రకారం అమెరికాకు వచ్చి 30 రోజులకు మించి ఉండాలనుకునే వాళ్లు తమ వీసా, ఐడీ కార్డులను కచ్చితంగా అనుక్షణం వెంట ఉంచుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో అధికారులు సోదాలు, తనిఖీల వేళ ప్రశ్నిస్తే వెంటనే వాటిని చూపించాలి. లేదంటే జరిమానాలు, ఇతర కఠిన చర్యలను ఎదుర్కోక తప్పదు. దీని ప్రకారం అమెరికా పౌరసత్వం లేని 18 ఏళ్లు నిండిన వాళ్లంతా ఐడీ కార్డును వెంటే ఉంచుకోవాలి. అమెరికా పౌరులు కాని 14 ఏళ్లు నిండిన టీనేజర్ వివరాలను విధిగా నమోదు చేయించుకోవాలి. 14వ పుట్టినరోజుకు ముందు నమోదు చేసినా మళ్లీ కొత్తగా నమోదు చేసుకుని మరోసారి వేలిముద్రల వంటివి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మేరకు టీనేజర్ 325ఆర్ దరఖాస్తు సమర్పించాలి. వారి తల్లిదండ్రులు సైతం 30 రోజుల్లోపు కచ్చితంగా నమోదు చేయించుకోవాలి.

### అయినా ఉండనివ్వరు

మరోసారి నమోదు చేసుకున్నా వారిని అమెరికాలో ఉండనిచ్చే ప్రసక్తే లేదని ట్రంప్ సర్కారు స్పష్టం చేసింది. అక్రమవలసదారుల వాస్తవిక సంఖ్యను తేల్చడం, వారిని కనిపెట్టి వెళ్లగొట్టడమే రీ రిజిస్ట్రేషన్ లక్ష్యమని హోంల్యాండ్ సెక్యూరిటీ అధికారులు చెప్పారు. తాజాగా నమోదు సమయంలో కొత్త అడ్రస్, వ్యక్తిగత, కుటుంబ వివరాలు తెలపాల్సి ఉంటుంది. వాటిని కావాలని మార్చి రాస్తే స్వదేశానికి బదులు జైలుకు పంపవచ్చని కూడా తెలుస్తోంది. కఠిన నిబంధనలు అమల్లోకి వచ్చాక కూడా పేర్లను నమోదు చేయనివారు సోదాలు, తనిఖీల్లో దొరికితే భారీ జరిమానా, ఆర్నెల్ల దాకా జైలుశిక్ష వేస్తారు.

### అడ్రస్ అప్‌డేట్ చేయకుంటే 5 వేల డాలర్ల జరిమానా

గ్రీన్‌కార్డు, వీసాదారులు మరో చోటుకు మారితే కొత్త చిరునామాను ప్రభుత్వానికి కచ్చితంగా తెలియజేయాలి. 10 రోజుల్లోపు తెలపని పక్షంలో 5,000 డాలర్ల జరిమానా విధిస్తారు. కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాక గ్రీన్‌కార్డు, హెచ్%-%1బీ వీసాదారులు తమ సమాచారాన్ని మరోసారి నమోదు చేయించుకోవాల్సిన పనిలేదు. కాకపోతే గ్రీన్‌కార్డ్, హెచ్1బీ ఐడీ కార్డును మాత్రం ఎప్పుడూ విధిగా వెంట ఉంచుకోవాల్సిందే.

# తెలుగు'వాడి'పోనుందా!




మార్కులు, ర్యాంకులు, విద్యా వ్యాపారాల్లో ఆదాయాలు, లాభాలు మొదలైన వాటికన్నా మానవీయ శాస్త్రాలు ఎక్కువెలా అవుతాయి ఈ మార్కెట్ చదువుల మాయలో! మాతృభాషలు, సాంస్కృతిక వారసత్వాలు అన్నీ విలవిల్లాడాల్సిందే ఆ మోహంలో! ఎంత తడి ఆరిపోతేనేం! పొడిపొడిగా మార్కులు రాలిపడితేచాలు. వాటితో ర్యాంకులు ప్రకటనల బోర్డులపై మెరుస్తాయి. మైమరపిస్తాయి. గత కొన్ని దశాబ్దాలుగా ఇంటర్ విద్యలో ప్రయివేటు మార్కెట్ భూమ్ వైపరీత్యాలను చూస్తూనే మౌనంగా ఉన్నాము. 'చైనా' విజృంభణలో తెలుగు'వాడి' పోయిందీ, సోయితప్పికొట్టుకుపోయిందీ, పోతున్నదీ కూడా మనందరికీ తెలుసు. ఆ వేగంలోపడి, వలలో పడి ఎన్ని పోగొట్టుకున్నాం? ఎన్ని జీవితాల్ని తాకట్టు పెట్టుకున్నాం, ఆస్తుల్ని పోగొట్టు కున్నాం, ఆఖరికి మన పిల్లల్నీ పోగొట్టుకోలేదూ! దూరాలకు పోగొట్టుకుని దుఃఖాలకు బలిపెట్టు కోలేదూ! అయినా ఏదో ఒక ప్రవాహానికి కొట్టుకుపోవటం తప్ప, నిలబెట్టుకోవటంలో తెలుగువాడి వాడి పెద్దగా కనపడదు. ఇప్పుడదే ప్రభుత్వ బుర్రలోకి ప్రవేశించి తొలుస్తున్నట్టు తెలుస్తోంది. మాతృ భాషలను ప్రోత్సహించాలని, కాపాడుకోవాలనీ సభల్లో గంభీరోపన్యాసాలు దంచే ప్రభుత్వ పెద్దలు అందుకు భిన్న ఆలోచనలు చేయటం నేటి విపరీతం. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా తెలుగుకు బదులుగా సంస్కృతాన్ని తెచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. అన్ని కళాశాలల ప్రధానాచార్యులకు లేఖలు రాసి వివరాలు సమర్పించమని విద్యాశాఖ సంచాలకులు కోరారు. ప్రయివేటు కార్పొరేటు కళాశాలలతో పోటీ పడేందుకు తెలుగును కనుమరుగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వీటి ద్వారా అర్థమవుతున్నది. ఒకవైపున జాతీయ విద్యా విధానం పేర దక్షిణాదిపై హిందీ భాషను రుద్దే ప్రయత్నం కేంద్రం చేస్తుంటే, ఇపుడు మన చేతులతో మనమే తెలుగు భాషను యువతరానికి దూరం చేసే పనికి పూనుకోవటం అత్యంత బాధాకరం. ఇప్పటికే రాష్ట్రంలోని కార్పొరేట్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలవుతున్నది. ప్రయివేటు కళాశాలల్లో చదివే పిల్లలందరూ ద్వితీయ భాషగా సంస్కృతాన్నే పరీక్షల్లో రాస్తున్నారు. ఎందుకంటే చదువుతున్నారని అనకూడదు. దానికి ఒకే ఒక్క కారణం మార్కులు అత్యధికంగా రావటం. ఇదేమీ భాషపైన ప్రేమతో, అభిమానంతో నేర్చుకోవాలన్న జిజ్ఞాసతో సంస్కృతాన్ని వాళ్లు చదవటం లేదు. కళాశాలలు బోధించడమూ లేదు. సంస్కృతం రాస్తే మార్కులు 100కు 90నుండి 99 వస్తాయి. ఏ భాషలో రాసినా వస్తవి. ఏమి రాసీ రాయకున్నా, చూసీ చూడనట్లుగా మార్కులు పడిపోతాయి. అదే తెలుగు ద్వితీయ భాష అయితే అలా మార్కులు రావటం చాలా కష్టం. రావు కూడా. పోనీ వీళ్లకు సంస్కృత అధ్యాపకులు బోధన చేస్తారా? లేదు మెటీరియల్ అందించి బట్టీ పట్టిస్తారు. అంతే! ఒకటి నుండి పదో తరగతి వరకు తెలుగు చదువుకుని, సంస్కృతం ఒక్క ముక్క తెలియని వారు ఇంటర్‌లోకి రాగానే ఎకాఎకి సంస్కృతం తీసుకుని రాయడమేమిటి? ఇదొక అశాస్త్రీయ పద్ధతి. ఆ తర్వాత కానీ, వాడుకలోకానీ ఏమీ ఉపయోగం లేని భాషను కేవలం మార్కుల కోసం చదవటం, అందుకు ప్రభుత్వమూ పూనుకోవటం అజ్ఞానపు చర్య. మాతృభాషను నేర్చుకోవాలని, అధ్యయనం చేయాలని కోరుకోవటంలో కేవలం అభిమానం మాత్రమే కారణం కాదు. మాతృభాష మన నుంచి దూరమైతే, మన సంస్కృతి సంప్రదాయాల నుంచీ, బంధాలు, అనుబంధాల నుంచీ దూరమవుతాము. ఒక మానవీయ స్పర్శ నుంచీ దూరమవుతాము. మాతృభాష ద్వారానే తార్కిక ఆలోచనలు పెంపొందుతాయి. మానసిక వికాసమూ అభివృద్ధి చెందుతుంది. సృజనాత్మక దృష్టి పెరుగుతుంది. అందుకనే తెలుగును నేర్చుకోవాలి. బతికించుకోవాలి. మొదటి నుండీ ఆంగ్లమాధ్యమంలో చదువుతూ, తెలుగును నిర్లక్ష్యం చేసి, కళాశాల చదువులోనూ ఏదో మార్కుల కోసం సంస్కృతం చదివి, ఏ భాషనూ పూర్తిగా పట్టుకోలేక రెంటికి చెడ్డ రేవడిలా విద్యార్థులు మారిపోతున్నారు. గత ప్రభుత్వ కాలంలోనూ ఈ రకమైన ఆలోచనను ఒకసారి చేశారు. అప్పుడు విమర్శలు తలెత్తడంతో ఆగిపోయింది. తెలుగు భాషకు ప్రాధాన్యతనిస్తామని ప్రకటించిన ఈ ప్రభుత్వమూ ఈ చర్యలకు పూనుకోవడం సరైనది కాదు. అనేకమంది భాషా సాహిత్యకారులు, సామాజిక సంఘాలు, మేధావులు, తెలుగును ఎత్తేసే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదేదో హిందీ, సంస్కృత భాషలపై ఉన్న వ్యతిరేకతతో చెబుతున్నది కాదు. మాతృభాషను విడిచి మార్కుల కోసం మరో భాషను నేర్పాలని చేసే ప్రయత్నం శాస్త్రీయమూ కాదు, సమంజసమూ కాదు. ప్రభుత్వం వెంటనే ఇలాంటి మాతృభాషా వ్యతిరేక చర్యలను మానుకోవాలి.

# ఒక్క అడుగుతో పెద్ద మార్పు!



'పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి. వాటిని కాపాడటం మన కర్తవ్యం' అంటారు భారతదేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ. జీవ పరిణామ క్రమంలో ఉద్భవించిన అద్భుత జంతుజాలమే పక్షులు. ఈ సృష్టిలో పక్షులది ఒక ప్రత్యేకమైన స్థానం. ప్రకృతికి అందాన్ని, మానవాళికి జీవవైవిధ్యంతో పాటు ఆనందాన్ని అందిస్తాయి. 'భూమిపై జీవితం యొక్క గొప్ప ఆనందాలలో పక్షుల గానం ఒకటి' అంటారు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు రాబర్ట్ లిండ్. వీటి జీవన విధానం మనిషికి సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. పక్షులు-పర్యావరణం మధ్య ఉన్న అవినాభావ సంబంధం మానవాళి మనుగడకు అత్యంత ముఖ్యమైనది. వ్యవసాయంలో కీలకమైన పాత్ర వహిస్తాయి. పంటలకు హానిచేసే, కీటకాలను, పురుగులను తినడం ద్వారా తెగుళ్లు రాకుండా పరోక్షంగా పంటలను రక్షిస్తాయి. పువ్వుల్లోని పుప్పొడిని ఒకచోటు నుండి మరోచోటుకు తీసుకువెళ్లి పునరుత్పత్తికి సహాయపడతాయి. విత్తనాలను వ్యాప్తి చేయడంలో సహాయపడటం ద్వారా అడవుల పెరుగుదలకు సహకరిస్తాయి. చనిపోయిన జంతువులను తినే రాబందు వంటి పక్షులైతే పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలోనూ సహాయపడతాయి. అందుకే-'పక్షులు వ్యవసాయానికి, పర్యావరణానికి సహజ మిత్రులు' అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే, పక్షులు మానవాళికి అవసరమైన ఆహార గొలుసులో ముఖ్యమైన భాగంగా ఉంటూ పర్యావరణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ప్రాముఖ్యతను వివరిస్తూ 'ప్రతిదీ మరొకదానితో ముడిపడి ఉంది' అంటారు జాన్ ముయిర్. పర్యావరణంలోని ఈ సంక్లిష్టమైన సంబంధాలలో పక్షులు ఒక ముఖ్యమైన బంధం. పక్షులు, మూగజీవాలు కళ్ల ముందే చనిపోతున్నా పెద్దగా పట్టించుకోరు చాలామంది. కానీ, ఓ పక్షి ప్రాణాలు కాపాడేందుకు స్వయంగా జడ్జి, కలెక్టర్ రంగంలోకి దిగారు. కన్నూరు జిల్లా, ఉల్లిక్కల్ పంచాయతీ పరిధిలోని మూసేసిన ఓ టెక్స్‌టైల్ షాపు గ్లాస్ ప్యానెల్‌లో ఓ పక్షి చిక్కుకుంది. ఆ ప్యానెల్‌లో నుంచి బయట పడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తుంది. కానీ సాధ్యం కాలేదు. పక్కనున్న షాపులవాళ్లు చూసినా కాపాడలేని పరిస్థితి. బిజినెస్ పార్ట్‌నర్స్ మధ్య ఏర్పడిన వివాదం కారణంగా ఆ షాపును కొన్ని నెలల క్రితం కోర్టు సీజ్ చేసింది. షాపు తెరవాలంటే, కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే. ఇందుకోసం జిల్లా కలెక్టర్, ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూడా రంగంలోకి దిగారు. దీనిపై స్పందించిన జడ్జి నేరుగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. షాపును తెరిపించి, మూడు రోజులపాటు గ్లాస్ ప్యానెల్‌లో చిక్కుకున్న పక్షిని ప్రాణాలతో కాపాడారు. ఆ పక్షి స్వేచ్ఛగా గాల్లోకి ఎగిరిపోయింది. అయితే, పక్షుల మనుగడ నేడు ప్రమాదంలో పడింది. ఈ ఒక్క పక్షినైతే రక్షించగలిగారు. కానీ, పట్టణీకరణ, అడవుల నిర్మూలన, కాలుష్యం, వ్యవసాయంలో రసాయనాల వినియోగం వల్ల పక్షుల ఆవాసాలు తగ్గిపోతున్నాయి. ఆహారం లభించక, విషపూరితమైన వాతావరణంలో జీవించలేక అనేక పక్షి జాతులు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. 'అభివృద్ధి క్రమం అంతా ప్రకృతి హక్కుల ఉల్లంఘనే' అంటారు పర్యావరణ కార్యకర్త సత్యశ్రీనివాస్. ఆధునిక సాంకేతికత అభివృద్ధి వల్ల పక్షుల మనుగడకు తీవ్రమైన నష్టం వాటిల్లుతోంది. సెల్‌టవర్ల నుంచి వచ్చే రేడియో తరంగాలు వీటిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పక్షుల సంఖ్య తగ్గిపోవడం కేవలం ప్రకృతికి జరిగే నష్టం మాత్రమే కాదు, ఇది మానవాళి మనుగడకు కూడా పెను ముప్పుగా మారుతున్నది. పక్షులు, పర్యావరణం మనకు వారసత్వంగా లభించిన సంపద. ఈ సంపదను కాపాడుకోవడం ద్వారానే భవిష్యత్తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలం. 'పక్షులను కాపాడటం అంటే, ప్రకృతిని కాపాడటం. ప్రకృతి లేని జీవితం అసంభవం' అని ఎల్డో లియోఫోల్డ్ అంటారు. చిన్నచిన్న చర్యలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయన్నట్లుగా కలెక్టర్, జడ్జి మాదిరిగా, పర్యావరణ పరిరక్షణకు మనం వేసే ఒక్క అడుగే పెద్ద మార్పునకు దారితీస్తుంది.

